Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Monday, 4-10-1943 No. 155

భారతక్షామము: అమెరికాఆదుర్దా

రాజకీయసమస్యా పరిష్కారం అవసరమని అమెరికా ప్రముఖుని హెచ్చరిక

న్యూయార్కు, అక్టోబరు 2:—

భారత దేశపు ఆహారసమస్యకు నేటిదినం అమెరికాలోని అన్ని పత్రికలు అధికమగు ప్రాముఖ్య మొసగినవి.

అసోసియేటెడ్ ప్రెస్ యుద్ధ వార్తా వ్యాఖ్యాత యగు డేవిట్ హాల్బ్రూక్ గారు ప్రతిరోజు తాను వ్రాయుచున్నట్లే పూర్తిగా భారతదేశ ప్రాచ్యభాగమునే చేలరేగుచున్న కరువుకు వినియోగించెను. ఇందు విషయమై తానొక వారముక్రిందట వ్రాసిన వ్యాసమునుగూర్చి ప్రస్తావించుచు మెక్లీన్ గారిట్లు వ్రాయుచున్నారు:—

అప్పుడు నేను వ్రాసినట్లు న్యాయబుద్ధికల బ్రిటిష్ భారతవర్గములకు మాత్రమేగాక ప్రముఖులను అమెరికనులకు సైతము భారతదేశమునందు చెలరేగుచున్న దుర్భరక్షామము మితిలేని ఆందోళన కలిగించినది. బ్రిటిషు వారికిని భారతీయులకును మధ్య యేర్పడిన రాజకీయ ప్రతిష్టంభనము మూలకముగా గత సంవత్సరము భారతదేశములో రక్తపాతముతో కూడుకొన్న అల్లరులు జరిగియుండెను. ఇప్పుడు దుర్భరక్షామము మహామారివలె దేశములో తాండవించుచున్నది. ఈ రెండు సంఘటనల వల్ల దేశములో పెరిగిపోవుచున్న అసంతృప్తిని పాక్షికీతిలేనివారు స్వార్థమునకై సమ్మేళనము గావించి విషమస్థితి దెచ్చిపెట్టెదరనభయ మేర్పడుచున్నది. అమెరికావారు ఆందోళన పడుటకు ముఖ్యకారణ మేమనగా, భారతదేశము ప్రాచ్యఖండమునకు ఆయుధ కొఠారై యున్నది. ముందు జపానుపై జరుగనున్న విజృంభణమునకు భారతదేశము ప్రధాన కేంద్రము. ఈ విజృంభణము బెంగాలునుండి బర్మామీదుగా జరుగవలసియున్నది.

ప్రతిష్టంభనము తొలగనిచో కలుగు అనర్థము

ఇంతియగాదు. యుద్ధము పూర్తియగులోపల భారత రాజకీయ సమస్య పరిష్కారము కానియెడల, గాంధివంటి మహానాయకులు ఇప్పటివలెనే కారాగారబద్ధులయి యుండిన యెడల ఒక్క బ్రిటిషు సామ్రాజ్యమునకు మాత్రమేగాక మిత్రదేశము లన్నిటికిని నష్టము కలుగవచ్చును. భారత ప్రజల ఆగ్రహము నలుబదికోట్ల ప్రజలచే విరాజిల్లుచున్న మహత్తరమైన ఈ దేశమునకును మిత్రముండలివారి పాశ్చాత్య ప్రపంచమునకును యెడబాటు కలిగించుటకు కారణభూతము కావచ్చును.

రాజకీయ భారతీయుల సుముఖత్వము

స్థితిగతులను పునర్విచారించుటకు భారత నాయకు లిప్పుడు సుముఖముగా నుందురనియు, ఇదివరకు సమస్యా పరిష్కారమునకు ప్రతిబంధకముగా నుండిన సమస్యలపై రాజీపడుటకు సిద్ధముగా నుందురనియు భారత దేశంలో నేను గావించిన విచారణవల్ల రూఢియైనది. భారతదేశ ప్రతిష్టంభనములో జోక్యము కలిగించుకొనుట అమెరికా ఉద్దేశ్యముకాదు. కాని త్వరలో భారతదేశ స్థితిగతులు విషయమై పునర్విచారణ ప్రారంభమగునో ఈ దేశమునందలి ప్రముఖు లనేకులు సంతసింతురు.

లండన్ అబ్జర్వరు పత్రిక సూచన

లండన్, అక్టోబరు 3:—

లండన్ అబ్జర్వరు పత్రిక భారత విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

బెంగాలు క్షామము త్వరగా తొలగకపోవుటకు రాజకీయ అవిశ్వాసమే కారణము. చాలవరకు బ్రిటిషు ప్రభుత్వమువారు పలం బించిన విధానం మూలకముగానే యిట్టి స్థితిగతు లేర్పడినవి. యుద్ధం ప్రారంభమైన మొదటి రోజులలో నే మనము పప్పులో కాలు వేసితిమి. మనకంటె భారత రాజకీయ పక్షములవారు జైనాయెడల యెక్కువ అభిమానము, జపానుయెడల యెక్కువ ప్రతికూలభావము కలిగియున్నారను విషయమును మనము గుర్తింపలేదు. మనము నాజీలను, ఫాసిస్టులను సంతృప్తిపరుప జూచుచుండిన సమయమున భారతీయులు నాజీలకును, ఫాసిస్టులకును ప్రతికూలముగా నుండిరి. ఈ యుద్ధము తమ యుద్ధము కావలెనని వారు వాంఛించుచుండిరి. కాని యింకను బ్రిటనుకు సహాయము చేయుటకును, బ్రిటిషు సామ్రాజ్యమును రక్షించుటకును ఈ యుద్ధము జరుగుచున్నది.

ఆదర్శాల అనుసరణ

హ్రాచ్యఖండము జాగ్రత్తగ కనిపెట్టి యున్నది

అమెరికనులకు న్యూయార్కుపత్రిక హెచ్చరిక

న్యూయార్కు, అక్టోబరు 3:—

చైనా, ఫిలిప్పైన్స, ఇండియా, బర్మా ప్రజలు మనముచేయుపనులను జాగ్రత్తగా కనిపెట్టి యున్నారనిచెప్పుచు న్యూయార్కు పత్రికయగు 'పి. ఎమ్.' ఆదివారము నాడు ఈ క్రిందివిధముగా వ్రాసెను:—

నాల్గు స్వాతంత్ర్యములనగూర్చి యు, ప్రజాపరిపాలనము గూర్చియు మనము సూత్రములను నిర్వచించియుంటిమి. వీనిని నిజముగా మనము అమలుచేయ దలచుచున్నామా యను విషయమై ఐరోపా ప్రజలు సంశయగ్రస్తులైయున్నారు. దూరప్రాచ్యములోగూడా ఈవిధముగా జరుగునని తలపోయుట భయముగలిగించుచున్నది.

ఇప్పుడు కాంగ్రెసు యెదుటనున్న చైనీస్ ఎక్సక్లూషను ఆక్టు, ఫిలిప్పైన్స స్వాతంత్ర్యమునకు సంబంధించిన తీర్మానములను గూర్చి పత్రిక ఈ క్రింది విధముగా వ్రాసెను:—

అట్లాంటిక్ ఛార్టరు ఐరోపాఖండమునకు యెట్లు వర్తించునో అట్లే పసిఫిక్కుకు గూడ వర్తించునని మన మనుచున్నాము. మనము చెప్పు దానిని యెంతవరకు ఆచరణయందుంచదలచుచున్నాము, అను విషయము కాంగ్రెసు యెదుట నున్న రెండు ప్రతిపాదనముల మూలకముగా తేలవలసియున్నది. తూర్పు దేశములలో మనము చేయుచున్న పనులను ప్రాచ్యఖండ మంతయు జాగ్రత్తగా కనిపెట్టియున్నది.

యుద్ధపు గడ్డురోజులు ముందున్నవి

కలనలు నాక్సగారి అభిప్రాయం

ఆల్జియర్సు, అక్టోబరు 3:—

ఉత్తరాఫ్రికా మిత్రకార్యాలయ రాయితరు విలేఖరి యిట్లు దెలుపుచున్నారు.

మధ్యధరా యుద్ధరంగ పర్యటన సమాప్తి అయి తాను వెళ్లిపోతూ అమెరికా నాక్సా కార్యదర్శి కలనలు నాక్సగారి వారి యిట్లు చెప్పిరి. యూరోపు కోటను మున్ముందుకా ముట్టడించలేదు. మనము యూరోపు అంచులలో మొట్ట మొదటగా యిపుడే కాలుపెట్టియున్నాము యుద్ధపు గడ్డు రోజులింకా ముందున్నవి. క్రమముగా యుద్ధం ముగియునని తలచుటకుఏమాత్రం ఆధారములు లేవు. యూరోపియను కోటపై యుద్ధం యిపుడే ప్రారంభమగుచున్నది. శత్రుజలాంతర్గాములు అధికసంఖ్యాకముగా మళ్లీ అట్లాంటికు సముద్రమునకు వచ్చియున్నవి.

అట్లాంటికు యుద్ధమున మనమింకా గెలువలేదు

న్యూయార్కు, అక్టోబరు 3:—

అట్లాంటికు యుద్ధమును మనమింకా పూర్తిగా గెలువలేదు. జర్మను జలాంతర్గాములు కొత్త ఆయుధాలు అమర్చుకొనేందుకు తాత్కాలికముగా ఉపసంహరింపబడియుండెను. కొత్తరకం టార్పిడో యును యితర కొత్త ఆయుధములను శత్రువుబాగా ఉపయోగిస్తున్నాడు. మిత్రదేశాలు సముద్రాధిపత్యమును నిలుపుకోవలెనంటే శత్రువుయొక్క కొత్త ఆయుధాలకు తగు విరుగుడు ఆయుధాలు కనిపెట్టి పోరాడవలసి యుండును. అని న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను పత్రిక వ్రాసెను.

నార్వేనుండి జర్మనుసేనల ఉపసంహరణ

స్టాక్‌హోం, అక్టోబరు 3:—

జర్మనులు నార్వేనుండి గత ఆరువారాలలో 20 నుండి 50 వేల వరకు సైనికులను ఉపసంహరించారని సమాచారములు బాగా తెలిసిన వర్గాలవారు దెలుపుచున్నారు.

పిన్సుహాఫెను ఆక్రమణ

పైరృతి పసిఫిక్కు, అక్టోబరు 3:—

న్యూగినీలోని ఫిన్సుహాఫెను రేవును మిత్రసేనలు ఆక్రమించుట ఒక గొప్ప విజయము. ఒక సేన ఉత్తరంగాను మరొకసేన దక్షిణం నుంచిపోయి ఆ రేవును ముట్టడించెను. ఈ పోరాటంలో 100 మంది జపాను నౌకాదళ సైనికులు మరణించిరి.

నారుదీవివద్ద విమానయుద్ధం

వాషింగటను, అక్టోబరు 3:—

గెల్బర్టుదీవికి పడమరగానున్న నారూ దీవికి 15 మైళ్ల దూరంలో 9 జపాను విమానాలతో ఒక అమెరికను విమానం సెప్టెంబరు 18 తేదీ రాత్రి పోరాడెను. ఒక జపాను విమానం పడగొట్టబడెను.

అమెరికా సెనేటు రహస్య సమావేశం

వాషింగ్టన్, అక్టోబరు 3:—

వెంటనే జరుగవలసిన యుద్ధ వ్యూహరచనల విషయములు, శాంతిసూచనల చిత్తుమరతులు గూర్చి బుధవారం జరిగే అమెరికా సెనేటు రహస్య సమావేశం ఆలోచనలుజరుగునని ఒక ప్రముఖ అధికారి తెలుపుచున్నాడు.

బెనివెంటో ఆక్రమణ

ఇటలీలో మిత్రసేనల విజయాలు

లండను, అక్టోబరు 3:—

మిత్రసేనలకు బెనివెంటో ఫ్రిజెంటో నగరాలు స్వాధీనమైనవని ఉత్తర ఆఫ్రికాసైనికకేంద్రమునుండి అధికార ప్రకటన వెలువడినది.

నేపిల్సునగరం చుట్టును ఉన్నటువంటి విమానాశ్రయములన్నియు ఇప్పుడు మిత్రసేనల వశమై యున్నది.

అమెరికను సేన ఆవెలినో దాటి చాలా ముందుకు పోయెను.

ఆడ్రియాటికుకు కోస్తావెంట అష్టమ సైన్యం లూసెరాదాటి వేగంగా ముందుకు పోయెను. అష్టమసైన్యం ఫాగియాదాటి 34 మైళ్లు ముందుకుపోయెను.

కాసిల్‌నురోవోవద్ద అనగా లూసెరాకు 18 మైళ్ల దూరంలో పోరాటం జరుగుచున్నదనియు, సాన్ సెవిరెనూకు 15 మైళ్లు వాయవ్యంగా ఉన్న సెర్రాక్రాపియోలా వద్ద పోరాటం జరుగుచున్నదనియు జర్మను వార్తలలో వెల్లడింపబడెను.

అమెరికనుసైన్యం మాత్రం జర్మనులను అంతకంతకు రోమునగరం వైపుగా వోల్టర్నో నదీతీరమువద్దకు తరిమివేయుచున్నది.

నేపిల్సునగరంలో 4 లక్షజనం తగ్గిరి

నేపిల్సునగరంలో 10 లక్షల జనసంఖ్య ఉండేది. ఇప్పుడు 6 లక్షలు మాత్రమే ఉన్నారు. చాలామంది నగరమును విడిచిపెట్టి చుట్టుప్రక్క ప్రాంతాలకు పారిపోయిరి. నేపిల్సు నగరంలోఉన్న జనానికి ఇప్పుడు మిత్రమండలి రొట్టెలను రేషనింగు కొలతప్రమాణంగా సప్లయిచేయుచున్నది.

అప్పెనైను కొండలలోనుండి జర్మనులను అమెరికనుసైన్యం తరిమివేసెను. కొంటూర్సీనుండి బెనివెంటోకు పోయేరహస్తామీదనున్న (1) వాల్టా (2) గ్రాటామీనార్డా అను ఊళ్లను అమెరికనుసైన్యం పట్టుకొనెనని వార్తలువచ్చెను.

నేపిల్సు నగరంచాటి చాలామైళ్లు ముందుకు అమెరికను పంచమసైన్యం పోవుచున్నది. విన్సువియను అగ్నిపర్వత ప్రదేశమునుదాటి మిత్రసేనలు చాలా విశాలమైన ఫలవంతమైన ప్రాంతములోనికి ప్రవేశించెను.

ఇటీవల అప్పెనైను పర్వతములలో చాలా విపరీతంగా వర్షము కురిసెను. నదులు చెల్లువలై ప్రవహించుచున్నవి.

జర్మను సైన్యపు మకాము

వాల్టరోనదీ ముఖద్వారం వద్దనున్న పెర్గోవి అను పట్టణము ఆడ్రియాటికుకొస్తామీద ఉన్నది. ఆ పట్టణమువద్దనుంచి ఇటలీకి అడ్డముగా ఒక గీతమీద జర్మనుసేన స్థావరమేర్పరచుకొని యున్నది. జర్మనులు కొలది మరఫిరంగులతో కొండల మీదను రస్తామీదను చిన్న గ్రామాలలోను మకాముగా ఉన్నను జర్మనులలో బ్రిటిషు నావలకు ఇంతవరకును పెద్ద పోరాటమేమియు జరుగలేదు.

ఉత్తర ఇటలీలో తిరుగుబాటు

ఉత్తర ఇటలీలో (1) బలోనా, (2) వెరోనా, (8) జెనిసు అను పట్టణములందు రైల్వే కార్మికులను ఇటాలియనులు సమ్మెచేసిరి. వీరు జర్మనులను ధిక్కరించుచున్న దేశభక్తులు. ఇటలీలో యుద్ధబైదీలు గానుండిన బ్రిటిషుసోల్జరులున్నూ అమెరికను సోల్జరులున్నూ కొందరు జెయిలులో నుండి తప్పించుకొని వచ్చిరి. వీరుకూడ దేశభక్తులను ఇటాలియనులతో ఏకమై జర్మనులను ధిక్కరించి పోరాడుచున్నారు. వీరికి ఆహారవస్తువులను ఆయుధములను మిత్రవిమానాలు పైనుండి క్రిందపడవేసి సప్లయిచేయుచున్నవి.

మనులోనీ రాజీనామా నుగూర్చి బడోగ్లియో చెప్పిన వివరములు

ఇటలీలోని ఒక పట్టణములో మిత్రమండలి పత్రికా ప్రతినిధులతో బడోగ్లియో మాట్లాడుచు యీ క్రిందిరీతిగా చెప్పెను:—

మనులోనీ రాజీనామా యివ్వవలెనని గ్రాండు ఫాసిస్టుకౌన్సిలులో ఒక తీర్మానం ప్రతిపాదింపబడెను. అందుకు అనకూలురు 19 మంది ప్రతికూలురు 5 గురు మాత్రమే. మనులోనీకి అంగరక్షక సైనికులను నియమించి కాపలాలో నుంచినందుకై బడోగ్లియో సేనానికి మనులోనీ తన కృతజ్ఞత నెరింగించెను. ఇటలీ తరపున యుద్ధవిరామ పత్రంమీద బడోగ్లియోసేనాని సంతకం చేయుటకు పూర్వమే కొన్నిమాసాలనుండియు ఇటలీలో ఫాసిస్టు ప్రతికూలవాక్యాలు పబ్లికుగా ఎక్కడచూచినా వినబడుతూ ఉండేవి. ఫాసిజం అప్పటికి అంతరించింది. మనులోనీ పడలిపోయిన మరునాడు ఫాసిస్టు చిహ్నము ఇటలీలో ఎక్కడను కన్పించలేదు. నామరూపాలు లేకుండా పోయింది. రోమునగరంలోను ఇతరపట్టణములలోను అందుకు ప్రజలు చాలా సంతోషించిరి.

మ్యూనిక్‌మీద ఉగ్రమైన దాడి

నాలుగువేలపౌనుల బాంబులు వేయబడెను

లండన్, అక్టోబరు 3:—

నిన్నరాత్రి బ్రిటిషు బాంబర్లు అత్యుగ్రముగా మ్యూనిక్‌పైన దాడివెడలి అతి సూటిగా బాంబులు పడవేసెను. శత్రుజలములలో మందుగనులునాటి రైనులాండు రూరులందలి లక్ష్యాలనుకూడా బాంబు చేసెను. 9 బ్రిటిషు విమానాలు తిరిగిరాలేదు.

మ్యూనిక్‌లో పలు ప్రాంతాలలో నిన్నరాత్రి ఆర్. ఏ. యఫ్. దాడివల్ల అపారనష్టమేర్పడెనని జర్మను వార్తాసంఘం దెలిపెను. దక్షిణ ఆస్ట్రియాలో యుద్ధసామగ్రి కర్మాగారములకు విమాన ఉత్పత్తి ఫ్యాక్టరీకి చాలా నష్టం కలిగెను. మొత్తము మీద 4000 పౌనుల బాంబులు కురిపింపబడెను. మంటలు 200 మైళ్లవరకు కన్పించెను.

హాలెండులోని విమానాశ్రయాలనుఅమెరికను బాంబర్లు యీవారళ ఉదయము దాడిచేసెను. 7 జర్మను విమానాలు నాశమొనర్పబడెను.

సెప్టెంబరులో విమాన నష్టాలు

జర్మనీ, ఇటలీ, యితరజర్మను ఆక్రమిత దేశాలమీద సెప్టెంబరులో 37 టన్నులకు పైగా బాంబులు వేయబడెను. 848 శత్రువిమానాలు ధ్వంసంగావింపబడెను. 505 మిత్రవిమానాలు నష్టమయ్యెను.

యుగోస్లావియాలో పోరాటం

గొరిజియావద్ద జర్మనుసేనకు అపజయం

లండను, అక్టోబరు 3:—

గొరిజియావద్ద జర్మనులు పెద్దటాంకులతో పోరాడిరి. కాని వెనుకకు తరిమివేయబడికి ఇచట చాలా తీవ్రయుద్ధంచేసిరి.

లూబ్లియానావద్ద ఒక జర్మనుమోటారు దళము క్రోషియనులచే కిల్లాచెదరు చేయబడెను. స్ప్లిట్‌వద్దను సూసాకువద్దను తీవ్రపోరాటం జరుగుచున్నది, అని స్వతంత్ర యుగోస్లావియా రేడియో ప్రకటించెను.

యుగోస్లావియాలో జర్మనులను ఎదిరించి పోరాడుచున్న యుగోస్లావియను దేశభక్తులకు మిత్రమండలివారు ఆహారవస్తువులను ఆయుధసామగ్రులను డాల్మేషియా కోస్తాలో కొన్నిప్రదేశములందు దింపుచున్నది.

ఆలస్యా దమృతం విషం

ఆహారధాన్యాలసప్లై వెంటనే అవసరము

డాక్టరు ముకర్జీగారి విజ్ఞప్తి

కలకత్తా, అక్టోబరు 3:—

డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీగారి కీక్రింది విన్నపం చేస్తున్నారు:—

బియ్యంగాని, రొట్టె పిండిగాని ఎక్కడా లభ్యపడటం లేదని, ప్రజలు మలమలమాడిపోతున్నారనీ రాత్రింబవళ్లు నాకు వందలాది తంతివార్తలు వస్తున్నయ్. కంట్రోలుధరలకు సాలుగైదురెట్లు ఆహారపదార్థాల ధరలు పెరిగిపోయినయ్. పురపాలక సంఘాలకు యూనియన్ బోర్డులున్న ప్రాంతాలకు అధమం మొదట వెయ్యిమణుసులు చొప్పున ఆహారపదార్థాలు పంపితేనేగాని బెంగాల్ ఇప్పటి రూపుచూడలేం. అంటే అధమం ఆరువేల కేంద్రాలకివిధంగా ఆహార ద్రవ్యాలను పంపాలి. ఇందుకు ఇతర వ్యాపృత్తులు కట్టిపెట్టి రైల్వేలు, పడవలు, లారీలు, సర్వమూ ఆహారద్రవ్యాల సరఫరా చెయ్యటానికి ప్రభుత్వమూ, ప్రజలు చేతులుకలిపి పని చెయ్యవలసి ఉంది. ఆరువేలచోట్ల ఆరువేల నమ్మకమైన అధికారులకు ఈ పంపకం వప్పజెప్పాలి. ఇప్పుడు శత్రువు మనపైకిరాకుండా ఆపుజెయ్యటానికి ఎంత ధీరతతో దీక్షతో సైనికచర్యలు తీసుకోవటానికి కృషిచేస్తారో అదేవిధంగా పని చెయ్యాలి. ప్రభుత్వం తలచుకొని, దీన్ని యుద్ధంమాదిరి అత్యావసర సమస్యగా పరిగణించి అన్నివిధాల రహదారి సౌకర్యాలను క్రమంగా వినియోగిస్తే రహదార్లు సప్లయి సమస్య పరిష్కారం కాకపోతే, ఇక ఆహారపదార్థాలు ఇతర రాష్ట్రాలనుంచి దండిగ వస్తున్నాయ్. వాటి లెక్కాజమా ఒక్కరికీ తెలియకుండాఉంది. మిలిటరీకోసం ఆపేటుంచిన బియ్యమైనా సగం కరువువారణకు బయలుకుతియ్యాలి. తరువాత వాటిని నెమ్మదిగా పూడ్చుకోవచ్చు. తిండిలేక గ్రామాలను వదలి ప్రజ పట్నాలకు ప్రాకుతోంది. సంఘంయొక్క ఆర్థికవిధానం అంతా క్రుంగిపోనుంది. మరోపక్షం రోగులు పరిస్థితులు ఇల్లాగేవుంటే వేలకువేలు ప్రాణాలు మనకు దక్కవు. ప్రభుత్వం గట్టిగా పూనుకుంటే ప్రజల సహకారం రాకపోదు"

సర్ నాజిముద్దీన్ నమ్మకం

ఢిల్లీ యూనియను వార్షికోత్సవ సందర్భాన గ్రాండ్ హోటలులో వంగప్రధాని సర్ నాజిముద్దీన్ మాట్లాడుతూ పరిస్థితులు కొద్దిరోజుల్లోమారి పట్నాలకు ప్రాకినప్రజలు తిరిగి గ్రామాలకు చేరుకోగలరనీ, ఇప్పుడు పట్నాలకు చేరినవారు రక్షణా శ్రేయాల్లో వుండి, స్వాస్థ్యం చిక్కినాక గ్రామాలకు పోతే ఆహార ద్రవ్యాలు దొరకగలవన్నారు.

కలకత్తా క్షుధార్తులు

కలకత్తాలో నిన్న 72 క్షుద్రోగులు చనిపోయ్యారు. 214 క్రొత్తకేసులు చేర్చుకున్నారు. 137 గుర్ని బయటకు పంపారు.

రష్యాలోజర్మను అపజయాలు

జర్మను ప్రజలకు గోబెల్సు సమాధానం

లండను, అక్టోబరు 3:—

పంటకోత కృతజ్ఞత ఉత్సవముల సందర్భమున డాక్టరు గోబెల్సు, రష్యా యుద్ధంలో నాజీసేనల అపజయాలగురించి ప్రస్తావించుచు ఇట్లు చెప్పిరి:-

విజయము గాంచవలసినచో మన మనేక గొప్ప కష్టముల నసుభవింప వలసియున్నది. ఇటీవల శత్రువుల ప్రచండ విమానదాడుల ఉద్ధృతము తగ్గినప్పటికి ముందు మనకు గొప్ప అపజయములు కలుగునని యెంచవలసియున్నది. వాతావరణము సరిగాలేకపోవుట వల్లనే శత్రువు గావించిన దాడులలో కొన్ని విఫలమైనవి. రక్షణశ్రేణులను మనము బలపరుచుకొనుటచేత శత్రువిమానములకు చాలానష్టములు కలిగెను. క్రమేణ శత్రువుకు యింకా యెక్కువ నష్టము కలుగును. శత్రువుచేయు దాడులవల్ల మన ఆయుధ కర్మాగారముల కెట్టి నష్టము కలుగుటలేదు. జయప్రదముగా యుద్ధమును నిర్వహించుటకీ దాడులు యెక్కువ అంతరాయము కలిగింపజాలవు. మనబలమునకు సంబంధించిన నిజస్థితులు శత్రువుకు త్వరలోనే తెలియగలవు. యూబోట్ల ఉపద్రవము తొలిగినని బ్రిటిషువారు తలచుచో వారు పొరబడిరని చెప్పవలసియున్నది.

రష్యాలో ఉపసంహరణలు

బాల్టిక్కులు మన సరిహద్దులదగ్గరకు రాకుండ చేయుటకు మనకు తెగినశక్తికలదు. రెండుసంవత్సరములనుండి మనము గొప్పదేశములను జయించియుండుటచే మనము శత్రువునుండి తప్పించుకొని వెనుకకు రాగలిగితిమి. రష్యాలో మనమనుసరించుచున్నపద్ధతి మన ధైర్యమునకు వ్యూహరచనా నైపుణ్యమునకు నిదర్శనముగా నున్నది. చాలాదేశములకు నష్టమైనమాట నిజమే కాని యిందువలన వ్యూహరచనా సంబంధములగు లాభములనేకములు కలవు.

ఇటలీ విషయమై ప్రస్తావించుచు ఈ యుద్ధము మెయిలుబండి నడకమాదిరిదనియు, బండి నడుచుచుండగా క్రిందికి దూకువారు ప్రాణము గోల్పోవుట నిష్కారణమని యు గోబెల్సుగారనిరి.

హిట్లరు విశ్వాసము, ఆత్మబలము నిరుపమానములని యిటీవల తాను హిట్లరుతో ప్రయాణము చేయుటవల్ల స్పష్టమయ్యెనని గోబెల్సుగారనిరి.

రొట్టె రేషను హెచ్చింపబడెనని గోబెల్సుగారు చెప్పిరి.

జర్మను ఆహారశాఖ మంత్రి

జర్మను ఆహారశాఖ మంత్రి మాట్లాడుచు జర్మనీకి ఆహారము చేకూర్చుటలో రయిలు చేసిన సేవను వేనోళ్ల పొగడిరి. రయితులు చేసిన సహాయమును తాము మెచ్చుదును మరువ మనిరి.

సావాయి రాజకుటుంబ దూషణ

ఒక రేడియో స్టేషను నందలి రాయితరు విలేఖ యిట్లు వ్రాసెను:—

నేడు గోబెల్సు గావించిన ఉపన్యాసములో సావాయి రాజకుటుంబదూషణ ముఖ్యమైనది. కాని జర్మన్ ఓవర్‌సీస్ న్యూస్ ఏజన్సీ ప్రకటించిన ఉపన్యాసములో నది వదలివేయబడెను. జర్మను రేడియోలన్నియు ఆ భాగమును బ్రాడ్‌కాస్టు చేసెను. గోబెల్సుగారిట్లు చెప్పిరి:—

మనులోనీ పతనానంతరము రోమునందలి ధనస్వాములు, రాజసేవకులు యుద్ధములోనుండి వెళ్లిపోయి శత్రువులతో చేరుదురని స్పష్టమయ్యెను. సావాయి రాజకుటుంబము మరొకవిధముగా నెట్లు ప్రవర్తింపగలదు?"

రంజానునాడు ముస్లిములకు హిందువుల ఆతిథ్యము

ఆలిఘరు, అక్టోబరు 3:—

రంజాను పండుగ సందర్భమున నిన్న ఆలిఘరులో హిందువులు ముస్లిములకు మితాహారవిందు చేశారు. ఈ విందుకు 5000 మంది ముస్లిములు వచ్చారు. జిల్లా మేజస్ట్రేటు జె. డి. సుక్లాగారు కూడా వచ్చారు. వచ్చిన వారికందరికిన్నీ అల్పాహారాలు, శీతలమధుర పానీయాలు, సిగరెట్లు బీడీలు తాంబూలాలు మొదలైనవాటిని హిందువులు యిచ్చారు.

బర్మావైదాడి

న్యూఢిల్లీ, అక్టోబరు 2:—

బ్రిటిషు విమానాలు నిన్నటిరోజున బిరావతినదిలో ఒక పెద్ద జపాను నావమీద దెబ్బతీసెను. ఈ నావ మాన్యేకు దక్షిణంగా మింగన్‌వద్ద కన్పించెను. తీవ్రమరఫిరంగుల దెబ్బలకు బాంబు దెబ్బలకు గురియైనందున యీ నావ మండుకొనెను. ఉత్తరములో జపానుసైనిక మకాములు మంచి ఫలితాలతో బాంబు చేయబడెను. అన్ని విమానాలు భద్రముగా వచ్చెను.

7-10-43 విడుదల



బెజవాడ	—	దుర్గాకళామందిరం
కాకినాడ	—	క్రౌన్ టాకీస్
రాజమండ్రి	—	రామా టాకీస్
తేనాలి	—	సత్యనారాయణ టాకీస్
గుంటూరు	—	సరస్వతీ టాకీస్
వైజాగ్	—	పూర్ణా టాకీస్

టెండరు నోటీసు

ఆయిల్ డ్రెస్సుడు గుడ్డలకు టెండర్లు కోరబడుచున్నవి

దాదాపు 4,00,000 X జాలఆయిల్ డ్రెస్సుడు గుడ్డలు (ముఖ్యంగా బొంబాయి మద్రాసులలో వున్నవి.) బొంబాయి, మద్రాసు, అహమ్మదాబాదు, మహాజవహార్ పూరు, ఆగ్రా, కలకత్తాలలోని ఆర్డినెన్సు క్లోతింగు ఫ్యాక్టరీలలో అమ్మకానికి సిద్ధముగా నున్నవి. ఈగుడ్డ 39" అండ్ 36" అంగుళాల వెడల్పుగల చుట్టలలో (Rolls) నున్నవి. పసుపుపచ్చ, (Bright Yellow) ఆకుపచ్చ రంగులలో (Olive Green) కలవు. వాటర్ ప్రూఫు ప్యాకింగు, రెయిన్ కోట్లు వగైరాలకు పనికివచ్చును. న్యూఢిల్లీలో చీఫ్‌కంట్రోలరు ఆఫ్ పర్చేజి (సప్లయి) డిస్పోజలు సెక్షను వద్దను, బొంబాయి, మద్రాసు, యు. పి. అండ్ బెంగాలు, ఆగ్రాల క్లోతింగ్ కంట్రోలర్లవద్దను శాంపిలుచూచి యితర వివరములు తెలిసికొనవచ్చును.

(2) వీటినికొనగోరువారు, ఉన్నచోటనే డెలివరీ తీసికొనుటకు గజము 1 టికి వారి ఆఫరును తమ స్వంత లేటరుహెడ్ మీద వ్రాసి 15-10-43 తేదీలోగా చీఫ్ కంట్రోలరు ఆఫ్ పర్చేజి (సప్లయి) న్యూఢిల్లీ ఆఫీసుకు చేరులాగున పంపుకొనవలెను.

(3) స్టోరులో నున్న గుడ్డ విషయమునందు టెండరుదారులు పూర్తిగా తృప్తిపడియున్నారనే మరకుపైనే వారి టెండర్లు విచారింపబడును. కాబట్టి స్టోరులోని గుడ్డ విషయమై యీ ఆఫీసువారు యెట్టి బాధ్యతయు వహింపరు. అందువల్ల మీ ఆఫరును పంపుకునే ముందుగా స్టోరును బాగా పరీక్షించుకొనవలసినదిగా సలహా యివ్వడమైనది. డబ్బు, రొక్కం రూపముగా చెల్లించి, సరుకు 7 రోజులలో తీసుకొని పోవలెనను ముఖ్యషరతుపైనే యీ గుడ్డ అమ్మబడును.

(4) కవర్లపైన "Tender No. SY/DI/5890 Due on 15-10-1943 by 4 P. M." అని వ్రాయవలెను.

15-10-1943 తర్వాత 30 రోజులవరకు అంగీకారమునకు ఆఫర్లు అమలులోనుండును.

(సం) ఎస్. హంజా అలి,
for చీఫ్ కంట్రోలర్ ఆఫ్ పర్చేజ్ (సప్లయి.)

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి.
ప్రకటన

ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచేమేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.

ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

ఇండియన్ బ్యాంకు
లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్త్ బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్‌ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాక్కం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిన్యూచేయబడి చందా వేయబడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము (30-6-43) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- ల నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎస్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

నియో-పరోల్

నరాలకు, కండరాలకు బలకరము. ఆకలి పెంచును. శరీరంలో కలుపుకొన్న, జబ్బులలోను మూర్ఛలోను... బలహీనత్వ స్థితిలో అనేక మెందులకు, రోగము తూచడం, పెంచుటకు, తూకము పెరుగుటకు, ప్రత్యేకమైన మందు. (1)

RAYMANN LABORATORIES,
Post Box No. 12210
Calcutta.

హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లు: లిపర్టీస్ కంపెనీ, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.

గంటలపంచాంగం

స్వభాను సం॥ ఆశ్వయుజ శు॥ షష్ఠి 1943 సం॥ అక్టోబరు 5 మంగళవారం

మం॥ ప మ 3-4 జ్యేష్ఠ మ 3-29 పజ్జం రా 11-8 ల 12-40 కు.

శు॥ సప్తమి అక్టోబరు 6 బుధవారం

బు॥ ప మ 1-11 మూల మ 2-28 పజ్జం ఉ 12-51 ల 2-23 కు.

స్వభాను సం॥ ఆశ్వయుజ శు॥ పంచమి
సోమవారము

కాందిశీకుల కష్టాలు

కిందటివారం రాజోలులో జరిగిన ఆంధ్రరాష్ట్ర బర్మాకాందిశీకుల ద్వితీయమహాసభా తీర్మానాలు మన రాష్ట్రప్రభుత్వంవారి దృష్టి నాకర్షిస్తాయని నమ్ముతున్నాము. ఆంధ్రదేశపు కాందిశీకుల అవస్థలకు అంతమున్నట్టు కనిపించడం లేదు. అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని అష్టకష్టాలూ పడి, బతుకు జీవుడా అని బర్మానించి ఎలాగో తప్పించుకొని మాతృదేశంలో కాలుపెట్టినప్పటికీ కాందిశీకుల కడగండ్లు మాత్రం తొలిగి పోలేదు. బర్మానించి బయటపడేవరకూ ప్రాణభయం. స్వదేశానికి చేరుకున్నదీ మొదలు జీవనానికి తాపత్రయం. ఒక ఆపదగడిస్తే ఇంకోటి వీరిని వెన్నంటే వుంది.

కాందిశీకులపట్ల ప్రభుత్వంవారి సానుభూతి కేనాడూ లోటు లేదు. కాని ఈ సానుభూతి మాటల్లో వున్నంత చేతల్లో కనిపించదు. లక్షలాది ప్రజలు ఇల్లూ, వాకిళ్లూ జీవనాధారాలూ వొదిలి స్వదేశం చేరుకుంటే, భారతప్రభుత్వం వారు వీరి నహాయార్థం వొక కోటి రూపాయలు మాత్రం మంజూరు చేశారు. చాలీ చాలని ఈ సహాయంలో నైనా ఆంధ్రులకు న్యాయం జరుగుతున్నట్టు తోచదు. బర్మా కాందిశీకులలో అత్యధికభాగం ఆంధ్రదేశంనించి వెళ్ళిన వారే. సుమారు లక్షమందికి తక్కువు కారు. వీరిలో సగానికి పైగా విశాఖపట్టణంజిల్లా ప్రజలు. ఈ జిల్లాలో వుండే రమారమి 60 వేల మంది కాందిశీకుల్లో కరువుపనులవల్లగానీ, తదితర వృత్తులవల్లగానీ పదివేల మందికి మాత్రమే పనులు దొరికేట్టు తెలుస్తుంది. తక్కిన యాభై వేల మందీ ఏం కావాలి? తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, నెల్లూరు వగైరా తక్కిన మండలాల కాందిశీకుల స్థితి ఇంతకంటె హీనమే గాని మెరుగ్గాలేదని అడపాదడపా పత్రికలలో ప్రచురించబడుతున్న వ్యాసాలవల్ల పాఠకులకు విదితమయ్యే ఉంటుంది. ఒక్కటూరి కూడా ప్రభుత్వంవారి అలవెన్సులు తుట్టని కాందిశీకులనేరుబు మైజిల్లాలలో వున్నట్టు తెలుస్తుంది. అలవెన్సులు ఇవ్వబడిన సందర్భాల్లో కూడా ప్రభుత్వంవారు నిర్ణయించిన పరిమితి ప్రకారం బాధిత ప్రజలకు అందడం లేదు. దరఖాస్తులను మంజూరు చేయడంలో అనవసరమైన కాలహరణం జరుగుతున్నది. ప్రభుత్వంవారు కాందిశీకులయెడల దాక్షిణ్యం కలిగి వున్నప్పటికీ స్థానికాధికారుల అశ్రద్ధవల్లగానీ, అలసత్వంవల్లగానీ ఇలాంటి లోపాలు జరుగుతుండవచ్చు. పరిపాలనా యంత్రంలో అనేక చక్రాలుండటంచేత ఒక్కొక్క దరఖాస్తు కాగితం ఇన్ని చక్రాలూ చుట్టిరావడానికి కొంత ఆలస్యం అనివార్యమని అధికారులు వాదించవచ్చు. బ్రతుకు వెరుపులేని ప్రజలకు ఒక్కొక్కరోజు కూడా అమితం దుర్భరమే నని గ్రహించినట్లయితే మాత్రం అధికారులు తీవ్రధోరణి అవలంబించరు.

కరువుచట్టంకింద విశాఖపట్టణం జిల్లా కాందిశీకులలో కొందరికి దినభత్యాలు ముట్టుతున్నవి. కాని, ప్రతివస్తువుకూ అపరిమితంగా ధర హెచ్చిన ఈరోజుల్లో పావలాతో పొట్టగడవడన్న సంగతి ప్రభుత్వంవారికి తెలియందికాదు. కాబట్టి కనీసం పురుషులకు 0-8-0, స్త్రీలకు 0-6-0, పిల్లలకు 0-4-0 వంతున కూలి యివ్వవలె నని మహాసభవారు కోరిన కోరికను ప్రభుత్వంవారు మన్నించుతారనే మా నమ్మిక.

అనేకరువు భత్యాలమాట అలావుంచి, కాందిశీకులకు శాశ్వతంగానూ, సరిపోయేటట్టుగాను సహాయం అమరాలంటే గ్రామపునరుద్ధరణకు సంబంధించిన వివిధవృత్తులలోనూ వీరికి పని కల్పించాలి కాందిశీకులకు బంజరుభూములిచ్చిన్నీ, విత్తనాలు మొదలైన వాటికి పెట్టుబడులు పెట్టిన్నీ ఆహారధాన్యోత్పత్తిని ప్రోత్సహించాలి. ఇది వుభయతారకం. రాష్ట్రప్రభుత్వంవారీ విషయంలో ఇదివరకు చేసిన వాగ్దానాన్నైనా సక్రమంగా పాలించినట్లు తోచదు.

తెలుగుజిల్లాల కాందిశీకుల కష్టసుఖాలు విచారించి, వారి కోరికలను ఎప్పటికప్పుడు ప్రభుత్వంవారికి తెలియచేసేందుకు ఒక తెలుగు రిప్యూజీ ఆఫీసరును నియమించవలసిందిగా దీర్ఘకాలం నుంచీ ఆందోళన జరుగుతూ వుంది. ప్రభుత్వోద్యోగాల్లో ఆంధ్రులకు న్యాయంజరగటంలేదనే సమస్యకూ దీనికీ సంబంధం లేదు. తెలుగు కాందిశీకుల పరిస్థితులను చక్కగా గ్రహించి ప్రభుత్వంవారికి నివేదించటానికి ఆంధ్రుణైనవాడికిగల సదుపాయాలు ఆంధ్రేతరుడికి వుండటానికి వీలులేదు. అందుచేత ఆంధ్రదేశానికి ప్రత్యేక రిప్యూజీ అధికారిని నియమించేందుకు ప్రభుత్వంవారి కేవిధమైన ఆక్షేపణా వుండరాదు. సభాధ్యక్షత వహించిన శ్రీ అవటపల్లి నారాయణరావుగారు సూచించినట్టు ప్రతిజిల్లా, ప్రతితాలూకా ముఖ్యస్థలాల్లో అంతటా కాందిశీకుల సహాయకమండలిని నెలకొల్పి మహాసభవారి నిర్ణయాలను ప్రభుత్వంవారు ఆమోదించేట్టు నిరంతర ఆందోళన జరపటం అవసరం.

గాంధీ జయంతి

గాంధీకి పండిత మాలవ్యా తంతివార్త

కాశి, అక్టోబరు 3:— "మీకు 74 దోస్లు పూర్తి అయి నేడు 75 వ సంవత్సరం ప్రారంభమయినందుకు మిమ్మల్నున్ను దేశీయులందరినిన్నీ కూడా నేను అభినందిస్తున్నాను. భగవంతుడు మీకు దీర్ఘాయురారోగ్యాదుల నొసగుగాక" అని పండిత మదనమోహనమాలవ్యా గారు నిన్న కాశీనుంచి గాంధిమహాత్మునకు తంతివార్తను పంపారు.

అరెస్టులు

గాంధిజయంతి సందర్భంలో కాశీలో నిన్న ఊరేగింపు జరిగింది. ఈ పూరేగింపులో వున్నవారిలో నలుగురు స్త్రీలను పోలీసువారు అరెస్టుచేశారు.

ఇండియా కోస్తాలో నావల సహాయం

న్యూఢిల్లీ అక్టోబరు 3:— ఇండియా కోస్తా భాగములందును, సముద్ర మార్గములలోను రాయలు ఇండియను నేవి నావలు, నీటి గనులు ధ్వంసం చేసినవారు సుమారు 5 లక్షల టన్నులకు పైగా ప్రయాణంచేసే జాబితా 30 వ తేదితో అంతమైన 6 నెలల కాలములో పహరా సర్వులు పొగించెను. భారతయుద్ధ నావల సంఖ్య ఎక్కువనగుచుండుటవల్ల యీ కార్యము సాధ్యపడెను. జపాను యను యుద్ధనావ అన్నిటికంటె ఎక్కువ టన్నుల ప్రయాణము నేగస్తీ పనులను నిర్వహించెను.

టూమానును జర్మనులు ఖాళీచేసిరి

వైటు రష్యాలో సోవియటు పురోగమనం

లండను, అక్టోబరు 3:— రష్యా దక్షిణమున నల్లసముద్ర ప్రాంతములో జర్మనులు టూమానును ఖాళీ చేసి వెనుకకు పోయిరని జర్మను ప్రభుత్వము ప్రకటించెను.

వైటురష్యాలో మొగిలేవుకున్నూ గోమెలకున్నూ మధ్యగా జ్లోబిను వైపుకు రష్యను సేనలు పోవుచున్నవి. రష్యనుసేన సోనదీ తీరమునకు చేరుచున్నది. ఇది గోమెలకు 45 మైళ్లు ఉత్తరంగాను జ్లోబినుకు 35 మైళ్లు యీశాన్యంగాను ఉన్నది. మొగిలేవు వైపుకు 6 మైళ్లు ముందుకు రష్యనుసేన సాగిపోయెను.

గోమెలకు నలువైపులను రష్యనుసేన ఆవరించుచున్నది.

వైటు రష్యాలోనికి రష్యనుసేన ప్రవేశించి నేటికి 9 దినములైనది. వర్షాలవల్ల రస్తాలన్నియు బురదమయంగా ఉన్నవి. అనేక నదులు అడ్డం వచ్చుచున్నవి. వానిని దాటుటకు తెప్పలు తెనలను రష్యనులు నిర్మించుచున్నారు. జర్మను సేనలు దారిలో తీవ్రంగా యెదిరించుచున్నది.

వైటెస్కు ముట్టడి

వైటెస్కునగరం చేరుటకు రష్యనుసేన త్రోవలోని లైయోనా అనే రైలుస్టేషనుకు 5 మైళ్ళ దూరంలో రష్యనుసేన చేరినది. మరొక రష్యనుసేన యీశాన్యదిశనుండి వీణానదీ ప్రాంతంనుండి ఒక్కొక్క శ్లాష్ట ముందుకు త్రోసికొని జర్మను సేనను తరిమివేయుచు ముందుకు వచ్చుచున్నవి.

సోనదిని రష్యనులు దాటిరి

గోమెలకున్నూ, మొగిలేవుకున్నూ మధ్య జ్లోబినకు 15 మైళ్లదూరంలో రష్యనుసేన చేరియున్నది. సోనదిని జోలిసీద్ద రష్యనుసేవదాటెను. మరొక రష్యనుసేన తెర్లెరా నదీప్రాంతంనుండి జ్లోబినుపైపు పోవుచున్నది. ప్రోనియానదిని రష్యనులు దాటిరి. మొగిలేవుకు తూర్పునుండియు ఆగ్నేయమునుండియు మొగిలేవువైపుకు రష్యనులు వచ్చుచున్నారు.

కర్చిజలసంధికి 25 మైళ్ళలో రష్యను సేన

క్రిమియాకు పోయేమార్గమును జర్మను సేన ఒక శ్రేణిలో నిలవబడి రక్షించుచున్నది. ఈ జర్మను సైనిక శ్రేణిపై రష్యులు దండెత్తుచున్నారు. అచటి రైలుమార్గపు జంక్షనుపై రష్యులు దండెత్తుట వల్ల జర్మనులు యీమాను ద్వీపకల్పమును ఖాళీచేసి వెడలిపోయిరి. రష్యనుసేన లిప్పుడు కర్చి జలసంధికి 25 మైళ్ల దూరంలో ఉన్నవి.

గోమెలు ముట్టడి

వైటు రష్యాలో గోమెలు నగరమును రష్యనుసేన ముట్టడించుటకు ముందుకు పోవుచున్నది. త్రోవలోనున్న అనేక ముఖ్య ప్రదేశములు యీ వరకే రష్యనులచే ఆక్రమింపబడెను.

కార్సికాయుద్ధం

టెఫిమీకొండ మిత్రసేనలవశం

అల్జీర్సు, అక్టోబరు 3:— కార్సికాలో నిన్న సాయంకాలం 6 గంటలకు టెఫిమికొండను మిత్రసేనలు ఆక్రమించెను. సాన్ ఫెరెంటానుంచి బాస్టియాకు పోయేమార్గంలో యీ కొండకలదు. బాస్టియా కొండపైమైళ్ల దూరంలోనే ఉంది. ఇచట చాలా ఆయుధసామగ్రి పట్టుపడినది. జర్మనులు యీ కొండవద్ద చాలా తీవ్రంగా ఎదిరించి పోరాడిరి.

బాస్టియాకు బిగూగ్లియాకు సమీపంలో ఉన్న పర్వతపంక్తి యావత్తు మిత్రసేనల వశమందే యున్నది. అమెరికను సైనికులు లూకీవద్ద కోస్తాకుచేరిరి.

గోలో అనే లోయలో శ్రేణిసైనికులు ఒకేలు అక్రమించిరి. బోర్గో పిమాన్సాకు యంపైపుకు యీ శ్రేణిని సేన పోవుచున్నది.

బాస్టియా చేపుకుండి జర్మనులు తమ యుద్ధసామగ్రిని సైనికులను విశేషంగా పంపివేయుచున్నారు. బాస్టియామీదకే మిత్రసేనలు నొక్కుకొని పోవుచున్నవి.

ఇంగ్లాండు విమాన శత్రువిమానాలు

లండను, అక్టోబరు 3:— నిన్నరాత్రి రెండుసంఖ్య శత్రువిమానాలు ఇంగ్లాండు, తూర్పు, ఆగ్నేయభాగాలపై ఎగిరి వాటిలో ఒకటిరెండు విమానాలు లండను ప్రాంతానికి చొరగట్టెను. అక్కడక్కడ కొని స్థలాలలో బాంబులు పడెను.

కొద్దినష్టం కలిగెను. ప్రాణాపాయం కలిగినట్లు వార్తలు అందలేదు. ఒక జర్మను విమానం కూల్చబడెను.

లండను ప్రాంతంలో వరుసగ రెండో రాత్రి యీవాళ్ళ చీకటిపడి ప్రొద్దుపోయిన తరువాత విమానదాడి హెచ్చరిక మ్రోగెను. కొంతసేపు తరువాత మళ్లీ భేదనాదం వినెను.

డెన్మార్కులో యూదులపై దాడి

జర్మను క్రౌర్యము

స్టాక్‌హోం, అక్టోబరు 3:— 1600 మంది యూదులు చిన్నపెద్దలు, రెండునెలల పిల్లలతోసహా డెన్మార్కులో సోమవారంనాడు అరెస్టు చేయబడిరి. వారందరిని కోపెన్‌హేగను రేవులో ఒక స్టీమరులో ఎక్కించి రని వార్త తెలుస్తున్నట్లు డాగెన్స్‌నిహెటారు పత్రిక వ్రాసెను.

అరెస్టులు జరుగకుండా ప్రతిఘటించటానికి 72 గంటలుగా యూదులు, జెస్టాపో మనుష్యులతోను డేనిష్ నావికులతోను తీవ్రముగా పోరాడుచున్నారనియు జర్మను పోలీసులసంఖ్య ఎక్కువచేసి బందోబస్తు కార్యములకు నియమింపబడుచున్నట్లును వార్తలు అందినవి.

జెస్టాపో నాయకుడు హిమ్లరుగారుకూడా కోపెన్‌హేగనుకు వచ్చినట్లు నమ్మబడుచున్నది. విధ్వంసకులను అణచుటకు వారు కఠినచర్య గైకొనుటకై వచ్చియుందురు.

భారతీయులకు సన్మానోత్సవ సభ

సతి అభినందనాలు

బొంబాయి, అక్టోబరు 3:— క్రీ॥ శే॥ సోలైన సన్మానోత్సవ సభ గారి భార్య 1943 జూలై 14 వ తేదీని చీనాలో మంగుకింగు నగరంలో భారతీయుల సభికందిస్తూ ఒక లేఖనువ్రాసి కాంగ్రెసు వైద్య సహాయకదళంలో ఒక సభ్యురాలుగా చీనాకు వెళ్లిన డాక్టరు వి. కె. బాసూగారి కిచ్చారు. బాసూగారిప్పుడు దీనిని బొంబాయిలో ప్రకటించారు. దీనిలో యిలాగు వుంది.

భారతదేశ స్వాతంత్ర్యంకోసం పోరాడుచున్నట్టిన్నీ జపాను మొదలైన శత్రుదేశాలవారు యిండియాను వశపరుచుకోకుండా చేసేందుకు భారతదేశమును కాపాడుచున్నట్టిన్నీ భారతీయులనందరిని నేను అభినందిస్తున్నాను. జపానువారు ఫాసిస్టులు వీరిని పూర్తిగా వోడిస్తేగాని ఆసియాఖండంలోని ప్రజల జాతీయ పరివర్తనఫలప్రదం కాదని చీనా జపానుదేశాల యుద్ధానుభవంవల్ల బాగా విదితమయింది.

జపానువారు యీ యుద్ధంలో జయిస్తే ఆసియాఖండంలోవున్న అన్నిదేశాల ప్రజలన్నుకూడా జపానువారికి యెల్లకాలం బానిసలుగా వుండవలసిన దుస్థితి విధిగ కలుగుతుంది. గనక యిప్పుడు యీ మహాపత్తుకు గురియైవున్న అన్నిదేశాలవారున్నూ కూడా గాఢతమమైన యేకీభావంతో జపానువారితో పోరాడవలెను. భావికాలంలో యీ దేశాల కన్నిటికిన్నీ బలమున్న స్వాతంత్ర్యమున్నూ కలుగడానికి మరివికి వారి లేనేలేదు. అల్ప సంఖ్యాకములైన పక్షాల యొక్కయు జాతులయొక్కయు హక్కులను కాపాడుటకు పూనుకొనిన ప్రజాప్రభుత్వ వర్గములు ఆసియాఖండంలో అన్య దేశాలలోను కూడా యేర్పడవలెను అందుకే యీ దేశాల ప్రజలందరున్నూ పూర్తిగా యేకీభవించవలెను.

గోరఖ్‌పూరులో ఆయుధధారణ నిషేధం

గోరఖ్‌పూరు, అక్టోబరు 3:— నలుగు జిల్లాలకు ఆఫీసరు యీలాగు ఒక ప్రకటన చేశాడు.-

1943 సెప్టెంబరునెల 30వ తేదీ మొదలు అక్టోబరు నెల 20 వ తేదీ వరకున్నూ గోరఖ్‌పూరులో ప్రజ లెవరున్నూ కర్రలు, ఈటెలు పట్టాకత్తులు, చిన్నకత్తులు మొదలైన వానిని ధరించి వీధులలో తిరుగగూడదు. అక్షేపకరములైన పాటలను వీధులలో పాడగూడదు. ప్రజలలో ఉద్రేకమును కలిగించగల వదంతులను వ్యాపింప చేయగూడదు. క్రి. ప్రొ. కోడు 144 వ సెక్షను ప్రకారం యీ వుత్తరువు చేయబడెను.

జమ్షెడ్‌పూరులో అల్లరులు- విచారణ

శ్రీనగరు, అక్టోబరు 3:— కాశ్మీరం లో జమ్మువరంలో యీ మధ్య మిక్కిలి విషాదకరములైన అల్లరులు జరిగాయి. వీటినినురించి సంస్థానప్రభుత్వంవారీలాగు ఒక ప్రకటనచేశారు. ఈ అల్లరులను గురించి విచారణ చేసేందుకు ఒక విచారణసంఘమును నియమించుటకు మహారాజుగారు నిశ్చయించారు. దానిలో సభ్యులందరున్నూ వీలైనంతవరకు కాశ్మీరముకు వలసవచ్చిన ప్రాంతాలవారుగానే వుంటారు. న్యాయస్థానాలలో అనేక సంవత్సరాల పాటు పని చేసిన అనుభవజ్ఞులనే యీ సంఘంలో సభ్యులుగా నియమిస్తారు. ఈలాగు నియమించబడినవారి పేర్లను వీరు విచారణ చేయవలసిన అంశాలను మరొక ప్రకటనలో తెలియజేస్తారు.

మోఘాంగువద్ద జపాను విమానాల నష్టం

చుంకింగు, అక్టోబరు 3:— మైఘాంగుమీద అమెరికను విమానాలు తీవ్రంగా విమానదాడి సాగించెను. జపాను విమానాలు ఎదిరించి పోరాడెను. 29 జపాను విమానాలు పడగొట్టబడెను.

ఒరిస్సాలో కాటకం

భక్కరుబాపాకథనం

బెజవాడ, సెప్టెం 29:— హరిజన సేవాసంఘం కార్యదర్శి శ్రీ ఎ. వి. ప్రక్కరుబాపాగారు ఒరిసా రాష్ట్ర సంచారానంతరం ఈ క్రింది ప్రకటన గావిస్తున్నారు:—

గంజాం, ఉత్తరబాలసోర్, ఉత్తరకటకం మండల ప్రాంతాలలో కాటకపరిస్థితులు ప్రబలంగాఉన్నా, బెంగాల్‌లో ఉన్నంత తీవ్రతరం గాకపోవటంవల్లనూ, లభించిన ప్రచురణ లేకపోవటంవల్లనూ అంతగా పైకి రాలేదు. బరంపురం ప్రాంత పురాణిబరంపురంలో దుస్థితి దుర్భరంగాఉంది. 1942 నవంబరులో వచ్చిన కాటకం నాటినుంచి ఆ ప్రాంతపుస్థితి అంతంతగానే ఉంది. గంజాంలో 800 మంది మరణించారని అధికారుల లెక్కలే చెబుతున్నాయి. ఇంకా చావులు ఎక్కువగానే ఉండవచ్చునని ప్రజాభిప్రాయమై ఉంది. యీ అభాగ్యులు మృత్యువాత బడకుండా కాండేమార్గం చూడాలంటే ఒరిస్సా ప్రధాని పరాకిమిడి రాజాగారి ప్రాంతాల తిరిగి, మరికొంతకాలాన్ని ఈ సమస్యకు వినియోగించటం ఉచితం. ఆయన రహదారుల సాధకబాధకాలను గమనించకుండా బెంగాలుకు 4 లక్షల మణుగుల ధాన్యాన్ని పంపుతానని చాటటం మన దౌర్భాగ్యం అనాలి. రిజానికి బొబ్బిలినుంచి రోజుకు రెండు వాగులకంటె హెచ్చుపోవటంలేదు. గంజాంలో బియ్యానికి చాలా కటువేర్పడింది. రంభలో పాలపురంలోని బెస్తగాళ్ళగతి దేవునికే ఎరుక. గాళ్ళపడవలన్నీ ప్రభుత్వం లాక్కున్నారు. వాళ్లకు పనిలేదు. ప్రభుత్వం ఒక రూ 15 వేలిస్తే ఏంపరిపోతుంది. ఇక్కడ వర్తకులు మేల్కొని రూ 70 వేలు నిధి పోగుచేయ్య ఏం బిర్లాకుటుంబంవారో రూ 50 వేలరాశిం ఇవ్వటం శుభసూచకం. ఇంకా విరాళాలు వసూలుచేస్తారు. కోరాపుట్ సంబల్‌పూర్ జిల్లాలనుండి బియ్యం సప్లయిలపై వాళ్లగతి ఆధారపడివుంది.

ఇండియాస్టర్లింగుమిగుళ్లు

పారిశ్రామికాభివృద్ధికే వినియోగించాలి

హైద్రాబాదు, అక్టోబరు 3:— గ్రేటుబ్రిటనులో ఉన్న ఇండియా స్టర్లింగు మిగుళ్లు యుద్ధానంతరం భారత పారిశ్రామికాభ్యుదయానికే వినియోగించాలి అని నైజాము ఆర్థికమంత్రి గులాం మహమ్మద్ గారు యూనివర్సిటీ ఎక్స్టెన్షన్ లెక్చరులో చెప్పారు. చటారీనవాజ్ గారధ్యక్షత వహించారు.

సర్. గులాంమహమ్మద్ గారిల్లా చెప్పారు కామన్వెల్తులో యుద్ధానంతరం ఇతర దేశాలతో సమాన స్థానాన్ని భారతదేశం వహిస్తుందని నాలాంటి నమ్మేవారికి నా మాటలు రుచించగలవు. అధిక చలామణి సంపాదన ప్రభుత్వ వైఖరిని విమర్శించటం సులువే. భారతదేశములో నోట్ల చలామణి హెచ్చినా భారతదేశము ఋణస్థ స్థానమందు ఋణదాతగా స్థానానికి రావటంగమనార్హం. నిప్పటినుంచి యుద్ధానంతర కార్యక్రమాన్ని గూర్చి ఆలోచించాలి. ఈ పారిశ్రామికాభ్యుదయం అమెరికా, బ్రిటనుల నుంచి మనకు వచ్చే యంత్రాల దిగుమతులపై ఆధారపడి ఉంటుంది. పారిశ్రామికాభ్యుదయ మార్గాన్వేషణ కొక ఉపసంఘమును నియమించటం అవసరం. బ్రిటిషు వ్యాపారస్థులు కూడా భారతీయులతో మర్యాదగా మెలతేనే తమకు లాభకరమని గుర్తించాలి.

కాంగ్రెసువాదికి నాలుగునెలల శిక్ష

మదరాసు, అక్టోబరు 4:— గాంధి జయంతివారంలో ఊరేగింపులు సభలు నిషేధిస్తూ పోలీసు కమిషనరుచేసిన వత్తరువు నుల్లంఘించి మహాత్ముని జన్మదినము అక్టోబరు 2 తేదీన అన్నాపిళ్లైవీధిలో సుమారు 50 మంది గల ఒకఊరేగింపు జరిపి, దీనికి నాయకత్వం శ్రీ ఆర్. కృష్ణమూర్తి మొదలియారు అను కాంగ్రెసువాదికి మూడవ రాజధాని మేజిస్ట్రేటు శ్రీ ఏ. జయరామనాయుడుగారి వారాలు నాలుగు నెలల కఠిన శిక్షణను దేశరక్షణ నిబంధన 56 (4) క్రింద విధించి (సి) తరగతి నొసగిరి.

ఆంధ్ర మహిళాసభ

ఆంధ్ర మహిళాసభ దసరా ఉత్సవములు 5 వ తేదీ ఉదయము సభవారిదే రాయపేటలోని 'పాపగ్రోవ'లందు పూజ, దీపలక్ష అన్నదానము జరుపబడును. సాయంకాలం 5 గంటలకు స్త్రీల కళాప్రదర్శనము శ్రీ బొబ్బిలి రాజకుమారి గారిచే తెరుంబడును. 6 గంటలకు సభాసభ్యురాండ్రచే చేతి ప్రదర్శనము జరుపబడును.

హితవాదివై ఉత్తరపు శంపాదకుల స్థాయిసంఘసభలో చర్చ జరుగును

హితవాద సంపాదకునికి మధ్యరాష్ట్ర ప్రభుత్వమువారిచ్చిన నోటీసునుగూర్చి 20 వ తేదీ ఢిల్లీలో జరుగు అ. భా. వార్తాపత్రికా సంపాదకుల స్థాయి సంఘంలో చర్చ జరుగును.

విమాన ప్రమాదం

మదరాసు వైమానికుడు నీటపడుట

మదరాసు, అక్టోబరు 4:— జి. రామచంద్రను అను మదరాసు వైమానికుల్లో ఒకబు సభ్యుడు తన విమానంలో డైవుబాంబింగు ప్రాక్టిసుచేస్తు, రాయపురం సముద్రతీరమున మొన్న నీటకూలెను.

విమానం చాల దిగువభాగమువచ్చి నీటికి తగిలేటట్టుగా అనుపడెను. ఒక పెద్ద కెరటం పైకి లేచి విమానాన్ని కప్పివేసెను. వైమానికుడును, ప్రక్కనున్న మహాదేవను విమానంలోని నీటిలోనికి ఊరికి విమానాన్ని పట్టుకొని తేలుచుండిరి. బడ్డునుండి ఒకదోనె పడవపల్లి వారిని చేరులోగా రామచంద్రను చేయిజారి నీటపడెను. పడవకు తీయుటకు వచ్చియుండెను. మహాదేవను రాయపురం ఆస్పత్రిలో చేర్చబడెను.

రామచంద్రకు 26 సం॥లు. ఐదేండ్లనుండి విమానాలను నడిపే అనుభవం గలదు.

చెన్నపురి ఆంధ్రమహాసభ

పైసభ దసరా వుత్సవాలలో నిన్న సాయంత్రం వి. పి. హాలులో సభవారు 'రాజసింహ' నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీ చంద్రబాబు-రాజసింహ; శ్రీ డి. సుబ్బరామరెడ్డి దుర్గాదాస్, శ్రీమతి కమలాబాయి విమలపాత్రను నటించారు.

5 వ తేదీ సాయంత్రం 6½ గంటలకు వి. పి. హాలులో సుబ్బాయి నాటకాన్ని ప్రదర్శిస్తారు.

స్థానికసంస్థల ఎన్నికలు వాయిదా

జిల్లాబోర్డులు, పంచాయతీబోర్డులు, మునిసిపలుసంఘముల ఎన్నికలు 1943 అక్టోబరులో జరుగవలసియుండెను. 1942 లో యీ సంస్థలకు ఎన్నికలు వాయిదా వేయుటకు గల కారణములే యింకను యున్నందున యిపుడుకూడ వాయిదావేయుచు, 1944 నవంబరు 1 వరకు ప్రస్తుతమున్న సభ్యులే యుండురని ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు.

తెనాలి పురపాలకసంఘం

యుద్ధ రుణపత్రముల తీర్మానపు నిరాకరణ

తెనాలి, అక్టోబరు 3:— తెనాలి పురపాలకసంఘ సమావేశము జనాబ్ అబ్దుల్ వాహాబ్ సాహెబు (వైస్ చైర్మన్) గారి అధ్యక్షతను జరిగి వాటర్ డ్రైనేజీపన్ను 80,000 ల రూపాయిలు యుద్ధ ఋణ పత్రములు కొనవలెనని జనాబ్ ఆజీజ్ ఖాసాహెబు గారు తీర్మానమును ప్రతిపాదించిరి. ఈదర సుబ్బయ్య చౌదరిగారు సదరు తీర్మానమును ఎదిరించుచు సదరు మొత్తముతో జరిపిన మురుగుకాల్వకు పక్కాడ్రైన్ కట్టవలెనని ప్రభుత్వంవారిని కోరుచు ప్రావిడెంటుఫండు తాలూకు 9,000 రూపాయిలు భూమి సేకరణకు వేయవలెనని ఎమెండుమెంటును ప్రతిపాదించిరి, పై తీర్మానము వోటునకు పెట్టగా మద్దతు అనుకూలముగను 11 మంది ప్రతికూలముగను వోటు జేసినందున తీర్మానము అధికసంఖ్యాకులచే వోడింపబడినట్లు అధ్యక్షులు ప్రకటించిరి. ఈద

ఓమ్ తత్ సత్.

ఏలూరు శ్రీరామకోటి

సప్తదశ వార్షికమహోత్సవము

6-10-43 తేదీమొదలు 10-10-43 వరకు జరుపబడును

ది 6—10—43 తేదీ ధ్వజారోహణము.

ది 7—10—43 తేదీ 16 సీతాకళ్యాణములు.

ది 8—10—43 తేదీ శ్రీ రామకోటి సహస్రనామపూజలు (500 భక్తులతో).

ది 9—10—43 తేదీ 16 శ్రీ సత్యనారాయణ వ్రతములు.

ది 10—10—43 తేదీ శ్రీరామ పట్టాభిషేకము.

ప్రతినిత్యము నగరసంకీర్తనలు, గీతాపారాయణలు, ప్రార్థనలు, పూజలు, ఉపన్యాసములు, హరికథలు, భజనకాలక్షేపములు జరిగించబడును. గాన యెల్లరు ఏతన్మహోత్సవములలో పాల్గొన కోరుచున్నాము.

శ్రీ రామనామము లిఖించుభక్తులం శ్రీ రామకోటి పుస్తకములను ది 5—10—43 తేదీనాటికి సమాజమునకు చేర్చవలయును.

భజనసమాజములవారు ది 5—10—43 తేదీనాటికే రాగోరుచున్నాము.

ఇట్లు :

దివాన్‌బహద్దర్ మోతే గంగరాజు జమీందార్,

ప్రెసిడెంటు, శ్రీ రామకోటి సమాజం.

ఉత్తమమైన ఔషధ సలహా ఉచితము

సాహిత్యోపాధ్యాయ కవిరాజ శ్రీ రాజాని కాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, బెంగాలులో సుప్రసిద్ధ గవర్నమెంటు రిజిస్టర్డు ఆయుర్వేద వైద్యులు (రిజిస్ట్రేషన్ నెం. 6001, కలకత్తా) దిగువ తెలిపిన స్థలమునందు ఆయా తేదీలలో మకాము చేయుదురు.

7-10-43, 8-10-43	ఏలూరు	శ్రీ కుసుమహరనాథ్ మెడికల్‌హాల్	ఉ॥గం. 8 నుంచి 11-30 వరకు పా॥ గం. 4 నుంచి 7 వరకు
9-10-43	తాడేపల్లిగూడెం	రత్నా మెడికల్‌హాల్	,, ,,
11-10-43	తణుకు	మెసర్సు జాలీ అండ్ కో.	,, ,,
13-10-43	పాలకొల్లు	మెసర్సు వి.ఎస్. స్వామి & సన్సు.	,, ,,
14-10-43, 16-10-43	నర్సాపురం	మెసర్సు రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు.	,, ,,
17,18-10-43, 20-10-43	కాకినాడ	మెసర్సు హెల్తు అండ్ కో, కాలేజి స్ట్రీట్.	,, ,,
21-10-43	రామచంద్రపురం	మెసర్సు లక్ష్మీ మెడికల్ స్టోర్సు.	,, ,,
22-10-43, 23-10-43	రాజమండ్రి	మెసర్సు డ్రగ్ హౌస్.	,, ,,

మీ వ్యాధి యెంత దీర్ఘకాలముదైనా, ముదిరిపోయినా పరవాలేదు. ఈ వైద్యుని సలహా తీసికొని సాధన ఔషధాలయావారి శ్రేష్ఠమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములనువాడినచో, మీకు తప్పక గుణము కలిగి మీరు కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సంపాదించుకొన గలరు.

ఔషధాలయపు అధ్యక్షులు :

డాక్టరు జోగేశ్ చంద్రఘోష్ ఎం. ఏ., ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్.సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) యిదివరలో భగల్‌పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

సాధనౌషధాలయ-ఢాకా-

బ్రాంచీలు, ఏజన్సీలు యిండియాలో అంతటనూ, విదేశాలలోను కలవు

ఆంధ్ర, దత్తమండలాలు, నైజాం రాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:—

శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు

రేపల్లె (గుంటూరు జిల్లా)

వేజీలు **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

1168

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిన

వసంతకుసుమాకరము

మధుమేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనతకు, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు వాడబడి ప్రఖ్యాతి గాంచినది.

1 తులము రు. 20-0-0. శేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్‌ప్లనేడ్, - - మద్రాసు.

క్వినైను రేషనింగు

ప్రభుత్వపు సంకుచిత విధానం

గ్రామప్రజలు ఇబ్బందుల పాలయ్యెదరు

గుంటూరుజిల్లా పెదపల్లి పూడినుండి డాక్టరు మూచిభొట్ల వెంకటేశ్వరశర్మ యల్. ఐ. యమ్. గారిట్లు వ్రాయుచున్నారు:—

గతే సంవత్సరము జావాద్వీపము జపానుచేతుల్లో పడిన తరువాత మన దేశములోకి వచ్చిన ఇతర కరవులతోపాటు క్వినైన్ కరవుకూడ వచ్చినది. బర్మా కొండశీపులతో పాటు మలేరియా జ్వరాలు రాష్ట్రమంతటను వ్యాపించిన విషమలేరియా జ్వరాలకు నానా దేశపు శాస్త్రజ్ఞులెంతమంది ఎంతవ్యయముచేసినను జర్మనీ దేశపు "సింతటికి" ఔషధములను మించి యించితే క్వినైనుకు మించిన ఔషధము మరొకటి కానరాలేదు. ప్రపంచమంతటిలోను పేరెన్నికగన్న ఉత్తమ ఎల్లోపతి వైద్యునిమొదలు సామాన్య పౌరునివరకు మలేరియాజ్వర మొచ్చిన క్వినైను వాడవలసినదే. క్వినైన్ కుటుంబఔషధములలో ప్రధానమైపోయినది.

మన దేశములో ప్రభుత్వమువారు క్వినానరిని గా ఉత్పత్తి చేయించజాలనికారణము చేతను, జావాపతనము మూలముగా క్వినాది గుమతుల కవకాశములేనికారణమున క్వినాకరవు ఏర్పడినది.

మద్రాసు ప్రభుత్వపు విధానం

ఇట్టిపరిస్థితులలో మద్రాసుప్రభుత్వంవారు 1942 సం॥రపు "ది మెడ్రాస్ సింకోనా ప్రొడక్షన్ పర్చేజ్ అండ్ సెల్సు ఆర్డరు" ప్రకారము దేశములో నున్న క్వినైనదు బారాగా వాడకుండా ఉండగలందులకుగాను క్వినైను రేషనింగుచేసి పొదుపుగా వాడసాగారు. రేషనింగు చేయుటలో ప్రైవేటు రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్లు వారు లేనిచోట సర్కారువారు నిర్ణయించు కమీషను తీసుకొని క్వినైను అమ్మెలైసన్సు డీలర్లు అను రెండు తరగతులవారి ద్వారా క్వినైన్ సప్లయిచేసేటట్లు నిర్ణయించారు.

ప్రైవేటు రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనరు" అను నిర్వచనముక్రింద యల్. ఐ. యం. వైద్యులు రారట. అందువలన యల్. ఐ. యం. వైద్యులకు ప్రైవేటు రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్లకు యిచ్చునట్లుగా క్వినైను సప్లయిచేసిన వీలులేదని అనిప్రభుత్వమువారు కొత్తగా ఉత్తరవులు జారీచేసిరి.

ఈమధ్య రెవిన్యూ డిపార్టుమెంటువారు యల్. ఐ. యం. వైద్యులకు ప్రయివేటు రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్ల కిచ్చినట్లుగ ఇచ్చిన లైసెన్సులను రద్దుచేయుచు వాటిని తిరిగి వాపసుచేయవలసినదని ఉత్తరవులు ఇచ్చినారు.

గ్రామప్రజలకు అన్యాయం

ఈనాడు మనరాష్ట్రములో సుమారు వెయ్యిమంది యల్. ఐ. యం. వైద్యులు ముఖ్యముగా గ్రామములలోని ప్రజలకు వైద్యసహాయము చేయుచున్నారు. ప్రతి యల్. ఐ. యం. వైద్యుడు పగలును అయిదుమంది జనమునకు వైద్యసహాయముచేయ అందుబాటులో నున్నాడు. చాలామంది యల్. ఐ. యం. వైద్యులు ఎట్టి ప్రయాణసౌకర్యములేని కుగ్రామములోని ప్రజలకు వైద్యసహాయము కలుగచేస్తూయున్నారు. ప్రభుత్వమువారు క్వినైను రేషనింగు అమలజరుపు విధానములో అవలంబించిన సంకుచిత విధానమువలన సుమారు ఈ రాష్ట్రములోని ఏబదిలక్షలజనమునకు ఇబ్బంది కలుగచేసినవారవుచున్నారు.

క్వినైను సప్లయి అనేది మానవ కారుణ్యమైన విషయము. బజారులో ఎక్కడనన క్వినైను దొరకటంలేదు. దొరకినను ఔన్సు ఒకటింటికి రూ. 20-0-0 లు ఖరీదులో యున్నది. సామాన్యపు పాటకజనము ఆఖరీదును భరించలేరు. కాన ప్రభుత్వమువారు విధించిన ఈ అసౌకర్యమును తొలగించవలె.

రేవల్లె తాలూకా ఆహారకమిటీ

రేపల్లె, అక్టోబరు 1:—

రేపల్లెలో శ్రీ చావలి శ్రీ కృష్ణయ్యగారి అధ్యక్షతను తాలూకా ఆహారకమిటీ కడచినవారం సమావేశమైంది. ఈ కమిటీకి శ్రీ నేతి వెంకటరమణగారు అధ్యక్షులుగను, శ్రీ బోపూడి కోటయ్యగారు కార్యదర్శిగను శ్రీ దేవినేని చెంచయ్యగారు ఉపాధ్యక్షులుగను, శ్రీ కుడితిపూడి పుండరీకాక్షయ్యగారు, శ్రీ దీని భావనాబుషిగార్లు సహాయ కార్యదర్శులుగను, శ్రీ తిమ్మవర్తి రామమోహనరావుగారు కోశాధిపతిగను ఎన్నుకొనబడిరి.

నెల్లూరులో ఎండుటాకులపై కరపత్రాలు

నెల్లూరు, సెప్టెంబరు 28:—

నెల్లూరులో కొగిలాలు కరువు అధికంగ యుండుటవలన శ్రీరామా ప్రెస్సువారు బాదంఆకులు, రాగిఆకులు, మున్నగు ఆకుల మీద కరపత్రములను అచ్చువేసి పంపకము చేయుచున్నారు. అచ్చు ఛార్జీకూడ తక్కువగ విధింపబడుచున్నది.

కాకినాడకు డెయిరీ ఫారం

మునిసిపలు సంఘం తీర్మానం

(మా విలేఖరుల వద్దనుండి)

కాకినాడ, అక్టోబరు 1:—

నిన్న సాయంకాలం శ్రీ పైండా వెంకటనారాయణగారి యధ్యక్షతక్రింద కాకినాడ మ్యునిసిపలు కౌన్సిలు సమావేశము జరిగెను.

ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు రు 1000/-లున్ను, 1944 లో రాజమండ్రిలో జరుగనున్న గోదావరి పుష్కర తీర్థానికి రు 200/-లున్ను, బెంగాలు క్షామనివారణ సహాయ నిధికి రు 200/-లున్ను విరాళములు కౌన్సిలు మంజూరుచేసెను.

నగరంలో కల్తీలేనిపాలు దొరకకపోవుటచేతను, మంచి ఆవులు లేకపోవుటచేతను పాల యిబ్బంది తొలగించే ఉద్దేశ్యముతో మ్యునిసిపలు డైరీఫారము నొకదాని స్థాపించుటకున్ను దాని నిమిత్తం రు8000/-లు కాంక్షను చేయుటకును తీర్మానించబడెను.

కరువుభత్యాలు

ఖర్చు తగ్గించినగాని లేదా పన్నుల రేటు హెచ్చించినగాని రు 50,000/-లు అప్పు యీయమనియు, కరువుభత్యము రు 6.8-0 చొప్పున దొడ్లు, వీధులు వూడ్చే పనివారల కిచ్చినచో దొడ్లు, వీధులు వూడ్చే పనివారల కిచ్చినచో కళ్యంతరము లేదనియు, యిదివరకు చేసిన అప్పుతీర్పులకు ఆలస్యముచేసినచో పీనలు కడ్డీయిచ్చు కోవలసియుండుననియు, అట్టివారి కౌన్సిలుకు నష్టము సంభవించుననియు తెలియజేయు గవర్నమెంటు మెమోరాండమును కౌన్సిలవారు రికార్డుచేసిరి. దీని ననుసరించి మ్యునిసిపాలిటీ ఉద్యోగులకిచ్చే ఆదనపు కరువుభత్యము రు 2/-లు ఆగస్టునెలనుంచి నిలుపజేయబడెను. పాకీపనివాండ్రకు మాత్రము ఆదనపు భత్యము యిచ్చుచున్నారు.

భీమాచట్టు సవరణకు విజ్ఞప్తులు

బెజవాడ, సెప్టెంబరు 28:—

శ్రీ పి. వి. కృష్ణమూర్తిగారు (సూపరింటెండెంటు ఆఫ్ ఇన్సురెన్సు గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఢిల్లీ) బెజవాడ వచ్చేసిన సందర్భమున వారిని దర్శించి ఆంధ్రదేశ భీమా పట్టాదార్లసంఘ పక్షమున సదరు సంఘ కార్యదర్శి మల్లెల శ్రీ రామమూర్తిగారును అఖిలభారత భీమాపట్టాదార్ల సంఘ ఫెడరేషను కార్యదర్శి యస్. కనకరాజుగారును భీమాచట్టమున పట్టాదార్లకు కొనవలసిన రక్షణలను గురించియు హక్కులనుగురించియు భీమాకంపెనీల ధనమును దేశీయ పరిశ్రమల పెట్టుబడులక్రింద ఉపయోగించుననుగూర్చియు రెండు మెమోరాండములు సమర్పించిరి.

పలువురు భీమాకు సంబంధించినవారయిందు పాల్గొని చర్చించిరి. శ్రీ కృష్ణమూర్తిగారు మెమోరాండములోని విషయములన సావధానముగా విని భీమా చట్టసవరణ సమయము వచ్చినప్పుడు ఈవిషయములు చర్చించబడుననియు ప్రస్తుతం యుద్ధ సమయముగాన ఇప్పుడమలులోనున్న భీమాచట్టమున అక్షరాలా అమలుజరుపుచు అందు జరుగు లోపములను సవరించుటయే తమ కర్తవ్యమని సెలవిచ్చిరి.

అమరావురం పంచాయతీబోర్డు

అనంతపురం, సెప్టెంబరు 29:—

నుడకశిరతాలూకా అమరావురం పంచాయతీబోర్డును రద్దుచేసి పునర్నిర్మాణ మెంకుకు చేయగూడదని ప్రభుత్వమువారు అనంతపురం జిల్లాబోర్డు వారియొక్కయు, అమరావురం పంచాయతీబోర్డు వారియొక్కయు అభిప్రాయములు కోరుచు నోటీసు ఇచ్చియుండగా అట్లు చేయుటకు తమ అభ్యంతరములేదని తెలుపుచు నిన్నటిదినం జరిగిన జిల్లాబోర్డు సమావేశములో తీర్మానింపబడెను. పంచాయతీబోర్డువారు ఇదివరకు ప్రభుత్వపునోటీసుకు బదులు ఇచ్చినట్లులేదు.

మదనపల్లిలో డా॥ బెసెంటు జన్మదినోత్సవము

మదనపల్లి, అక్టోబరు 2:—

మదనపల్లి థియసాఫికల్ కళాశాల హైస్కూలువారును జిల్లాసాలాజీవాలవారు డా॥ ఆనీబెసెంటుగారి జన్మదినోత్సవమును బెసెంటు భవనమున శ్రీయుత సి. డి. కూరె, ఐ. సి. యస్. సబ్‌కలెక్టరుగారి అధ్యక్షతను జయప్రదముగజరిపిరి. సభలో డా॥ బెసంటుగారి దేశసేవను పలువురు ప్రశంసించుచు హర్షాతిరేకి. మధ్యాహ్నము దాదాపు 1600 మంది బీదలకు అన్నదానము చేయబడెను. మహిళా సమాజమువారుకూడా బిసెంటు జన్మదినోత్సవమును జరిపిరి.

నిడదవోలు పంచాయితీబోర్డు

నిడదవోలు, అక్టోబరు 1:—

నిడదవోలు పంచాయతీబోర్డు సభ్యురాలైన శ్రీమతి కమలమ్మగారిని (జాన్ సుబ్బారావుగారి సతి) పంచాయతీ బోర్డు వైస్‌పరిడెంటుగానియమిస్తూ పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారు ఆర్డరు పంపిరి. ఇంతవరకు పంచాయతీబోర్డు స్పెషలు ఆఫీసరుగానున్న శ్రీ బి. వి. నాయుడు, నేడు కమలమ్మగారికి చార్జీ ఒప్పగించిరి.

పాలకొల్లు రైల్వేస్టేషను తగులపెట్టిన కేసు

నిందితులకు ఖైదు కొరడాదెబ్బలశిక్షలు

(మా విలేఖరులవద్దనుండి)

ఏలూరు, సెప్టెంబరు 30:—

1943 ఆగస్టు 12 వ తేదీన పాలకొల్లు రైల్వేస్టేషను గూడ్సుషెడ్డు, స్టేషను రికార్డులు తగులబెట్టెరని, ఇం. పి. కో. 147,121 436,149, సెక్షనులక్రింద, డిఫెన్సురూల్సు 35 (4) క్రింద, డిఫెన్సు ఆర్డినెన్సు క్రింద శ్రీయుతులు 1 తాణంకి లక్ష్మీనరసింహశర్మ, 2. తాడి సింహాచలం, 3. పప్పర్తి వెంకట్రాజు, 4. పిల్లాబులెయ్య, 5. ప్రత్తిక్రిష్ణారావు, 6. రాజా సూర్యనారాయణ, 7. కీర్తి వెంకన్నగార్లపై దాఖలుచేయబడిన కేసులో ప. గోదావరిజిల్లా సెషన్సుజడ్జీగారీరోజున తీర్పునెప్పిరి.

జడ్జీగారు, మొదటి నిందితులైన లక్ష్మీనృసింహ శర్మగారికి, 8 నేరములక్రింద ఒక్కొక్క నేరమునకు 7 సం॥ల కఠినశిక్ష 5 దెబ్బలు విధించిరి. శిక్షలు 8 ఒకే కాలమం దనుభవింపవలెనని యుత్తర్వు లిచ్చిరి.

మిగిలిన నిందితులందరకూ ఒక్కొక్కరికి 3 నేరములక్రింద ఒక్కొక్క నేరమునకు 2 సం॥ కఠినశిక్షయు, అన్ని నేరములక్రింద 5 దెబ్బలును విధించిరి. వీరి విషయములో కూడా మూడుశిక్షలు ఒకే కాలమం దనుభవింపవలెనని ఉత్తర్వునిచ్చిరి.

ఆద్దకం రంగుగుడ్డలు-చీరాల సంఘంవారి విజ్ఞప్తి

చీరాల, సెప్టెంబరు 30:—

ఈపూరి రంగు అద్దకపు వస్త్రముల వర్తక సంఘమువారు యిటీవల సదరుసంఘ అధ్యక్షులు శ్రీయుత గుర్లెం నాగభూషణంగారి అధ్యక్షతను సమావేశమైరి.

రంగు అద్దకం వేయబడిన మిల్లుగుడ్డలన చేనేత వస్త్రములకువలె టెక్సుమార్కు కేయుటగాని, లేదా నిర్ణీతకాలములో (అనగా 31-10-43 లోపల) అమ్మవలెనను మరతునుండి మినహాయించునట్లు చేయమని ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానములు గావించిరి. సదరు తీర్మానములను వివరించుచు మెమోరాండమును, సంఘసభ్యులగు శ్రీయుతులు మద్ది సాంబమూర్తి, గ్రంథి వీరరాఘవులుగార్లు తీసుకొని మదరాసుకు వెళ్లి టెక్సైలు కమీషనరు శ్రీయుత ఎం. కె. వెల్లోడీగారికి సమర్పించిరి. వెల్లోడిగారు సాకల్యముగా విని తాము ఈ విషయమై ఆలోచించి తగినచర్య గైకొనునట్లు చెప్పిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, అక్టోబరు 4.—

(631 పా॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు		
,, ,, ,,	80-8-0	82-0-0
,, బజారుధర ,,	84-8-0	85-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకౌండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		స్టాపులేదు
ఎక్స్‌పెల్లర్	172-8-0	173-0-0
టెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి		16-12-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు కర్ ఇంగ్లీషు కౌండి 500 పౌనులు గలది 1-వ రకం		210-0-0
పత్తి		
కొన్నూరు	43-15-8	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 4:— 1-0 గం

పవరను 1-కి	(బోరు ధర)	54-0-0
పవరను 1-కి	(చిల్లర ధర)	54 4-0
పెట్లా బంగారు	(తులం)	77 4-0
గోల్డు మూసా తు 1-కి		76-12-0
సీమవెండి తులము 100-కి	(రేటు)	123-4 0
వెండి తులం 1-కి		1 4 6

R.

ధరలు:

ఉప్పుడు బియ్యం: రూపాయకు 2 పళ్లు 4 అళాకులు

పచ్చి బియ్యం: రూపాయకు 2 పళ్లు 3 అళాకులు

నగదు రశీదు కావలెనని మీ డీలరును అడగండి.

స్టాండర్డు బట్టలు

కొద్దిరాబడి వచ్చువారలకును, బీదలకును తగినధరలలో స్టాండర్డు కోరా షర్టింగులు, చీరలు, ధోవతులు, సర్కారువారివలన లైసెన్సుపొందిన వస్త్రాలయములలో దొరకును.

ప్రకటన

ప్రస్తుత కాలపరిస్థితుల ననుసరించి బంగారము, వెండి, పాదరసము, మొదలగు సరుకుల ధరలు విపరీతముగ పెరుగుటవలన

1943 సం॥ రం అక్టోబరు 1-వ తేదీనుండి

కొన్ని ఔషధములకు ధరలు హెచ్చుచేయ బడినవి. ఈ సంగతి మా కాతాదారులు గమనించ కోరుచున్నాము.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,

చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా.

పరిరక్షితమైన శరీరమునగా ఆరోగ్యముగా నుండుట

మీ శరీరములో శక్తి దగ్ధమైనప్పుడు అతిశీఘ్రముగా నుందురు. ఉత్సాహము పోయి యుపశమ చేయజాలకుందురు. అతి నులభముగా జలుబులు, జ్వరములు, జబ్బులు చేయును. అప్పుడు మీకు, వాటర్‌బరీస్ కాంపౌండుయొక్క పుష్టినిచ్చు గుణము లావశ్యకము. అది మీ ఆకలిని వృద్ధిచేసి, శరీరము నందలి బలమిచ్చి, నైరాశ్యము చేయకుండా కాపాడి, యౌవన వంతులుగా చేయును. మంచి ఆరోగ్యమునకు నేటినుండే అను దినము వాటర్‌బరీస్‌ను సేవించుట ప్రారంభింపుడు.

వాటర్‌బరీస్ కాంపౌండు

మిమ్ముల ఆరోగ్యవంతునిగా నుంచును.

కేశలావణ్యమునకు రహస్యము

గుప్తనిధులు నానావిధములగు సుందర కేశాలంకారములకు చాల ప్రసిద్ధిచెందినది. అందమగు తలకట్టును సౌందర్యమును ఎంతో పెంపొందించగలదని తలచెడివారు. అజంతా గుహలలో గల శిల్పవిగ్రహములు, చిత్రపటములే ఇందుకు నిదర్శనములు.

అందువలనే పేదరికపు కాంతినో నొరపెను కేశములు నూతన సౌందర్యమును చేకూర్చును.

టాంకో కొబ్బరి తలనూనె

పాండ్రూ

A TATA PRODUCT

ది తాతా ఆయిల్‌మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

7—10—1943

ఆంధ్రదేశమందంతట బ్రహ్మాండమైన విడుదల

గరుడగర్వభంగం

బెజవాడ — గుంటూరు — తెనాలి

రాజమండ్రి — కాకినాడ — వైజాగ్

ఆంధ్రమహాసభ

గుంటూరుజిల్లాలో ఎన్నికలు

గుంటూరు, అక్టోబరు 1:—

గుంటూరుమండల యెన్నికోద్యోగి ఇట్లు వ్రాయుచున్నాడు:—

బాపట్లతాలూకా ఆంధ్రమహాసభ సాధారణసభ్యుల సమావేశము 29-9-43 బాపట్లలో శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారి అధ్యక్షతన సమావేశమయ్యెను.

శ్రీ కొసరాజు రాఘవయ్యచౌదరిగారు అధ్యక్షులుగను, శ్రీ యడవల్లి పురుషోత్తంగారు శ్రీ కర్లపూడి వెంకటేశ్వర్లుచౌదరిగార్లను వుపాధ్యక్షులుగను, శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారిని ప్రధాన కార్యదర్శిగను, శ్రీ నున్నా పున్నయ్యగారిని సహాయ కార్యదర్శిగను యెన్నుకొనిరి. శ్రీయుతులు 1. కొడాలి చక్రపాణి, 2. పంగులూరి సీతారామయ్య, 3. రామినేని రామయ్యగార్లు, 4. శ్రీయుతులు గోగినేని వెంకటసుబ్బారావు, 5. శ్రీ మల్లాది గౌరీనాథముగార్లన్నుసభ్యులుగను యెన్నుకొనిరి.

ఈ క్రిందివారిని జిల్లాసంఘసభ్యులుగా నెన్నుకొనిరి:—శ్రీ కొసరాజు రాఘవయ్యచౌదరిగారు, శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ, యడవల్లి పురుషోత్తం, రామినేని రామయ్య, పంగులూరి సీతారామయ్య, కంచెర్ల వెంకయ్య, నున్నా పున్నయ్య, ఆలపాటి అంకినీడు, కొమ్మినేని వెంకటేశ్వర్లుచౌదరి, అంబటి తిరుపతిరాయుడు, అబ్దుల్‌రజాక్ సాహెబుగార్లు యింకా 17 మందిని మహాసభప్రతినిధులుగా నెన్నుకొనిరి.

ఒంగోలు తాలూకా యెన్నికలు

ఒంగోలు తాలూకా ఆంధ్రమహాసభ సాధారణ సభ్యుల సమావేశం 30-9-43 న శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారి అధ్యక్షతన సమావేశమయ్యెను.

శ్రీ ధారా గోపాలశాస్త్రిగారు అధ్యక్షులుగను శ్రీ మట్టా హరినారాయణ శ్రేష్టిగారు శ్రీ డాక్టరు జె. ఆర్. వుడ్‌గార్లు వుపాధ్యక్షులుగను శ్రీ కురుగంటి శ్రీనివాసశాస్త్రిగారు ప్రధాన కార్యదర్శిగను, శ్రీ చాకిరి కృష్ణస్వామినాయుడుగారు (మునిసిపల్ కౌన్సిలరు) సహాయకార్యదర్శిగను, యెన్నుకొబడిరి. కార్యసంఘ సభ్యులుగా శ్రీ చుంచు పున్నయ్యగారు, శ్రీ వారణాశి శీతారామయ్యగారు, శ్రీ చివుకుల సంజీవరాయుడుగారు, శ్రీ అర్లూరి రాఘవయ్యగారు, శ్రీ ఇండ్లా సుబ్బయ్య, చెరువు సుబ్రహ్మణ్యశాస్త్రిగార్లు ఎన్నుకోబడిరి.

జిల్లా సంఘమునకు సభ్యులుగా శ్రీ కె. శ్రీనివాసశాస్త్రిగారు, శ్రీ వెరువు సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ చాకిరి కృష్ణస్వామినాయుడుగారు, శ్రీ ధారా గోపాలశాస్త్రిగారు శ్రీ జంగాల సన్నయ్యగారు, శ్రీ కె. చక్రపాణిగారు శ్రీ జి. విజయరామశాస్త్రిగారు, ధారా సుబ్రహ్మణ్యంగారు శ్రీ పిన్నపాటి వెంకటరమణయ్య (జమీందారు, జమ్మవరం) గార్లను యెన్నుకొనిరి.

రేపల్లె తాలూకా యెన్నికలు

రేపల్లెతాలూకా ఆంధ్రమహాసభ సాధారణ సభ్యుల సమావేశము 28-9-43 వ తేదీన చావలి బాలసుందరంగారి అధ్యక్షతను సమావేశమయ్యెను.

శ్రీ చావలి బాలసుందరంగారు అధ్యక్షులుగను శ్రీ కటుకనేని హనుమంతరావు, శ్రీ మోటూరి నాగభూషణంగార్లను వుపాధ్యక్షులుగను శ్రీ కొమరవోలు నారాయణరావుగారు కోశాధ్యక్షులుగను శ్రీ శిష్ట్లా సీతారామయ్యగారు శ్రీ రామడుగు వెంకటేశ్వర్లుగారు కార్యదర్శులుగను మిగతా 10 మంది కార్యనిర్వాహక సభ్యులుగను 11 మందిని ఆంధ్రమహాసభకు ప్రతినిధులుగాను 11 మందిని జిల్లా సభకు సభ్యులుగాను యెన్నుకొనిరి.

వినుకొండతాలూకా ఎన్నికలు

వినుకొండ తాలూకా ఆంధ్ర మహాసభ సాధారణ సభ్యుల సమావేశం శ్రీ తురిమెళ్ల సీతారామయ్యగారి అధ్యక్షతను సమావేశమయ్యెను.

శ్రీ బి. టి. నాగేశ్వరరావుగారు అధ్యక్షులుగను శ్రీ మద్దు వెంటక సుబ్రహ్మణ్యం పంతులుగారు ఉపాధ్యక్షులుగను శ్రీ జనాబు షేకు చినకాశీంసాహెబుగారు కార్యదర్శిగను శ్రీ అనువుల వెంకటేశ్వర్లుగారిని సహాయ కార్యదర్శిగను ఎన్నుకొని 7 మందిని కార్యనిర్వాహక సభ్యులుగాను 10 మందిని జిల్లా సభకు సభ్యులుగాను యెన్నుకొనిరి.

తెనాలి తాలూకా

తెనాలి, అక్టోబరు 2:—

తెనాలి తాలూకా ఆంధ్రసభ కార్యవర్గపు యెన్నికలు నిన్నటిరోజున తెనాలి మారిసుపేటలో ఆంధ్రరత్న గ్రంథాలయంలో చందు సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగి ఈ క్రిందివారు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకోబడిరి. అధ్యక్షులు వాశిరెడ్డి పార్థసారథి, ఉపాధ్యక్షులు రాపర్ల శివరామకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి మానికొండ కృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శి మద్దూరి కామేశ్వరరావు, సభ్యులు వల్లూరి రామమోహనరావు, నల్లూరి శివరామకృష్ణయ్య, పసుపులేటి లక్ష్మీనారాయణ, పొత్తూరి నాగభూషణం, శాఖమూరి సుబ్బారావు, ఆకుమూరి వల్లురాజు, దేవభక్తుని బసవలింగయ్యగార్లు.

ఆంధ్రసభకు జిల్లాసభ్యులు

వాశిరెడ్డి పార్థసారథి, చందు సుబ్బారావు, పసుపులేటి కృష్ణమూర్తి, ఆలపాటి సూర్యనారాయణచౌదరి రాపర్ల శివరామకృష్ణయ్య, చుక్కపల్లి వెంకట సత్యనారాయణ, బొద్దులూరి సుబ్బారావు శిష్టా శివప్రసాద్, పొత్తూరి నాగభూషణం, శిరిపూడి శేషిరెడ్డి, గోళ్లమూడి రత్నమ్మ, సన్నిధి రాఘవదాసుగార్లు బల్లారిలో జరుగు ఆంధ్రమహాసభకు తెనాలి తాలూకానుండి 28 మంది సభ్యులు ప్రతినిధులుగా ఎన్నుకోబడిరి.

పట్టణసభ ఎన్నికలు

తెనాలిపట్టణ ఆంధ్రసభ సాధారణసభ్యుల సమావేశము నిన్న శ్రీ రావి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగి ఈ క్రిందివారు కార్యనిర్వాహక సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి అధ్యక్షులు సహకారశిరోమణి శ్రీ కొమ్మూరు కాశీవిశ్వనాథం శ్రేష్ఠి, ఉపాధ్యక్షులు శ్రీ నన్నపనేని వెంకటరావు, ప్రధాన కార్యదర్శి గుడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రి, సంయుక్త కార్యదర్శి ప్రభల చంద్రశేఖరశర్మ, సభ్యులు కాకుమాను నరసింహారావు, మాదేటి రాధాకృష్ణమూర్తి, ఘంటా నాగేశ్వరరావు, తేవ్వాతాతయ్య, వోగిరాల కోటి సూర్యప్రకాశరావు, సత్యమిత్ర ఆర్య, పాన్నూరు కైలాసపతిగార్లు.

తెనాలిపట్టణమునుండి జిల్లాఆంధ్రసభకు కొల్లా కాశీవిశ్వనాథం, పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రి, ప్రభల చంద్రశేఖరశర్మ, కాని వెంకటసుబ్బయ్య, కొమ్మూరు కాశీవిశ్వనాథం, కాకుమాను నరసింహారావు, వోగిరాల కోటిసూర్యప్రకాశరావు, డా॥ చంద్రమౌళి సత్యనారాయణ, గుడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రి, నీలం రాఘవయ్యనాయుడుగార్లు సభ్యులుగ ఎన్నుకోబడిరి.

బళ్లారిసభకు ఆంధ్రేతరాంధ్ర ప్రతినిధులు

ఆంధ్రమహాసభ రాష్ట్రేతర ఆంధ్రశాఖ అర్గనైజరుగారిట్లు వ్రాయుచున్నారు:—

ఈ నెల 22, 23 వ తేదీలలో బళ్లారిలో 23 వ ఆంధ్రమహాసభ జరుగనున్నది. పైసభకు హాజరుకాగోరు రాష్ట్రేతర ఆంధ్రాభిమానులు వెంటనే తమ తమ సంస్థలద్వారా ఈక్రిందివారికి తెలుపప్రార్థన:—

(1) కార్యదర్శి సమాన్యసంఘము 23 వ ఆంధ్రమహాసభ బళ్లారి. (2) డాక్టరు గిడుగు సీతాపతిగారు, కన్వీనరు రాష్ట్రేతరాంధ్ర శాఖ 50, పైక్రాఫ్టుక్రాస్‌రోడ్ (1 వ) రాయపేట, మద్రాసు.

తమ్మిలేరుకు గండ్లు

800 ఎకరాలలో పంటలు నాశనమైనవి

పశ్చిమగోదావరిజిల్లా రైతుసంఘం అధ్యక్షులు శ్రీ పేటేటి వెంకటరత్నంగారిట్లు వ్రాయుచున్నారు:—

పశ్చిమగోదావరిజిల్లా ఏలూరుతాలూకా ఏలూరుపట్టణమునకు పశ్చిమమునుండి దక్షిణమునకు ప్రవహించుచున్న జెన్నులతమ్మిలేరుకు మైలున్నర పొడవులో 6 చోట్ల గండ్లుపడినవి. యీగండ్లు షుమారు 1 ఫర్లాంగు యుండును. యీగండ్లవల్ల షుమారు 800 యకరముల భూములలో యున్న పరిపక్వము కానిగిపోయినది. ముంపువల్ల భూమిలోని పక్వము కోలుకోకముందే గ్రామములలో పడిన వర్షములవల్ల తమ్మిలేరు విపరీతముగా వచ్చి గర్భద్వారా పదరు భూములపై పడినది. ప్రథమమున వచ్చిన వరదలకన్న యీవరద చాల విపరీతముగయున్నది. యీ ముంపువల్ల సదరు 800 యకరములలోని పక్వము పూర్తిగా నాశనమైపోవును. అంటే 16000 మణుగుల ధాన్యం నష్టం వచ్చినదన్న మాట.

800 యకరములు ముంపువల్ల నష్టపోవుచున్నవని ఏటిగండ్ల పూడ్చివేయమని అధికారులకు ఎన్నిసార్లు పిటీషన్‌లు పెట్టుకొనినను ముంపునివారణకొరకు ఏవిధమైన చర్య అధికారులు తీసికొనలేదు. ఈ విషయమై ప్రజలు ప్రభుత్వమునకు తగు ఒత్తిడి చేయుట అవసరమని విన్నవిస్తున్నాను.

తెనాలి సారస్వత సంఘము

తెనాలి, అక్టోబరు 2:—

తెనాలిలో పైసంఘమువారి యాజమాన్యమున భారత ట్యుటోరియల్ కాలేజిలో సారస్వత సభ శ్రీ ఆలపాటి సూర్యనారాయణచౌదరిగారి అధ్యక్షతను జరిగినది. శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు ప్రజా నారస్వతముయొక్క ఆవశ్యకతను గురించి ఉపన్యసించిరి. సారస్వత సంఘాధ్యక్షులు శ్రీ పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రిగారు అధ్యక్షులకును ప్రేక్షకులకు వందనము లర్పించుటతో సభ విరమింపబడెను.

ఆంధ్రదేశమునుంచి బెంగాలుకు బియ్యం

ఎగుమతిపై నిషేధాన్ని తొలగించాలి

బెజవాడ, అక్టోబరు 2:—

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావుగారు ఈ క్రింది ప్రకటనను గావిస్తున్నారు:—బెంగాల్‌లో క్షామదేవత ప్రళయతాండవం చేస్తోంది. అనుదినం ఎందరో మృత్యుముఖాన పడుచున్నారు. అల్లాంటి బెంగాల్‌కు ఉచితంగా బియ్యం పంపించటానికి మా రైతుసంఘం సంకల్పించింది. ఆంధ్రదేశం లోటు ప్రాంతంకాదు. కొన్ని పంటలు అప్పుడే కోతకువచ్చినయ్. అందువల్ల యథాశక్తిని అంధ్రుల వంగీయులకు సహాయంచేసేస్థితిలోవున్నారు. అయినా ఉచితంగా బియ్యాన్ని పంపటానికిగూడా సివిల్‌సప్లయిలకమిషనరు మాకు అనుమతి నివ్వలేదు. దీనికి కారణం చెన్నరాష్ట్రం లోటు ప్రాంతమన్నారు. పి॥ గో॥ జిల్లాలోని మా పూళ్లో ఎందరో రైతులు మిసలు ధాన్యాన్ని మార్కెటు ధరల కన్న తక్కువ ధరలకు ఇస్తామన్నారు. వంగరాష్ట్రానికి బియ్యం, ధాన్యం ఎగుమతి చెయ్యటానికి రాష్ట్రప్రభుత్వం అనుమతి నిచ్చి అందుకను వైన సౌకర్యాలు కలిపించ గోరుతున్నాను".

చీరాలలో గుంటూరుకాలేజీల విద్యార్థులకు హాలిడే క్యాంపు

చీరాల, సెప్టెంబరు 30:—

ఈవూరి మిషను కాంపౌండులో గుంటూరుజిల్లా జాతీయ సమరాంగణ ప్రతిష్టాపకులగు శ్రీయుత టి. యస్. పాలప్ తదితర అధికారప్రముఖుల సహకారముతో గుంటూరులో కాలేజీల విద్యార్థులకుగాను ఏర్పాటుచేసిన 'హాలీడే క్యాంపుయొక్క' ప్రారంభోత్సవము నిన్న సాయంకాలము అతివైభవముగా జరిగెను. క్యాంపుకువచ్చిన వారందరికి శ్రీయుత నూనె గోవిందరాజులు శ్రేష్టిగారు అల్పాహారవిందుగావించిరి. గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీయుత కె. యం. ఉన్నితాన్‌గారి అధ్యక్షతను సభజరిగినది. శ్రీయుత జాగర్లమూడి కుప్పస్వామి చౌదరిగారు ప్రారంభోత్సవము గావించిరి. శ్రీ గోపాలకృష్ణ టాకీస్‌లో వచ్చినవారందరికి సినిమాప్రదర్శనము ఏర్పాటుచేయబడెను. ఈ కాంపు ఇచ్చట 7 వ తేదివరకు యుండును.

స్థానిక వార్తలు

హిందీప్రచార వారం

మద్రాసు, అక్టోబరు 4:—

దక్షిణభారత హిందీప్రచార సభవారు ఏర్పాటుచేసిన హిందీ ప్రచార వారం నిన్న నాయంకాలం మేయరు సి. తాడులింగ మొదల్యారుగారి అధ్యక్షతను సమావేశమయ్యెను. వారు తమ ఉపన్యాసమునందు హిందీభాష అందరు నేర్చుకొనుట లాభదాయకమేనయియు, సంస్కృతలిపిలో కన్న ఇంగ్లీషు అక్షరాలలో హిందీ పుస్తకాలుంటే తమబోటివారు నేర్చుకొనుటకు సులభంగా నుండుననియు చెప్పిరి. ఏకభాషవలన ఏకమత్యం కుదురుట సందేహమేనియు తమిళం మాతృభాషగ గలవారందరు ఏకమత్యం కలిగియుండలేదనియు చెప్పిరి. ఇప్పటికు హిందీ ప్రతికూలోద్యమంగూర్చి తెల్పుచు నిర్బంధంగా విద్యార్థులకు నేర్పేప్రయత్నం ఖండించబడినదిగాని భాష ఖండింపబడలేదనిరి.

డా॥ ఎం. అబ్దుల్‌హకుగారు, మహమ్మదీయ కళాశాల ప్రిన్సిపాలు ఉపన్యసిస్తు ఒక జాతియొక్క నిజమైనవిజ్ఞానం ఆదర్శములు నైజం తెలుసుకొనవలెనన్న ఆ జాతి భాష నేర్చుకోవాలనిరి. ఇండియాలో 550 భాషలున్నపుడు మాతృభాషకాక యితర భాషలు నేర్చుకొనక తప్పదనిరి. హిందీ ప్రచార సభవారు చేస్తున్నపనిని కొనియాడిరి.

కె. సుబ్రహ్మణ్యంగారు, హిందీప్రచార సభచేస్తున్న అమోఘమైనకృషిని పేర్కొని ఇంగ్లీషుకన్న హిందీయే సామాన్యభాషగ ఆదరింపదగినదనిరి. ఎ. ఎల్. పాండ్యనుగారు మాట్లాడినపిమ్మట కె. బాలసుబ్రహ్మణ్యయ్యగారు వందనము లర్పించుటతో సభముగిసెను.

చంద్రగిరి గూడ్సు ట్రెయినుకేసు

చిత్తూరుజిల్లా వాస్తవ్యులు దొండపాటి ఎల్లప్ప మరి 7 గురు ముద్దాయిల క్రిమినల్ అప్పీలులో ముద్దాయిలు నిర్దోషులని న్యా॥ హాపెల్ న్యా॥ సహబుద్దీన్‌గారలు గురువారం తీర్పునిచ్చిరి. 1942 ఆగస్టు 23 వ తేదీన పనపాకం చంద్రగిరిస్టేషనులమధ్య గూడ్సు ట్రెయిన్ పట్టాలు తప్పటకు కారకులైరని వారిపై అభియోగము. ప్రానిక్యూషను తరపు గాంగ్‌మెన్ సాక్ష్యము నమ్మశక్యంగుట క్షేమం కాదని న్యాయమూర్తులు అభిప్రాయపడిరి.

ఎ. ఆర్. పి. సర్వీసులు

మదరాసు, అక్టోబరు 4:—

మదరాసులో ఎ. ఆర్. పి. వార్డను సర్వీసులకు కె. శ్రీనివాసన్ (హిందూ) కె. గోపాలస్వామయ్యంగార్లు రెండు వెండి గిన్నెలు బహుమతిగ యిచ్చిరి. వాటిని ప్రధాన వార్డను ఎస్. కన్నసుగారికి సర్ జార్జి బోసుగారు నిన్న బహిరంగసభలో అందజేయుచు, ఉదరాసునకు విమానదాడి ప్రమాదం యింకా పోలేదనియు, అదిపోయె వరకు ఎ. ఆర్. పి. ఉద్యోగులు దాడికి సిద్ధంగా నుండడమే ప్రథమ కర్తవ్యంగా ఎంచాలనియు, అంతవరకు యితర విధముల ప్రజలకు సహాయంచేస్తూ వుండవచ్చుననియు తెలిపిరి. ప్రజానాయకులుగూడ బహుమతు లిస్తున్నారంటే యీ సర్వీసు ప్రజల ఆమోదమును బడసిందన్నమాట యనిరి.

ఎ. ఆర్. పి. సర్వీసులలో నున్నవారికి యుద్ధానంతరంగూడ ఉపయుక్తమగు అనుకూలమగుపనులు లభించగలవనిరి.

రాకపోకలు

ఇండియా ప్రభుత్వ సప్లయిశాఖ డైరెక్టరు జనరలు ఆర్. డబ్ల్యూ. టాల్బెట్‌గారు బొంబాయి నుండి నిన్న సాయంకాలము చెన్నపురికి వచ్చిరి. వారి ప్రస్తుతపు సంచార కార్యక్రమము ప్రకారము యీ రాత్రి వారు బెంగుళూరుకు వెళ్లెదరు. తరువాత మైసూరుకు వెళ్లి అక్కడ మూడు రోజులు ఉంటారు.

లేడీ హోప్‌గారు గవర్నరు సలహాదారుడు శ్రీ యస్. వి. రామమూర్తిగారు శ్రీ వి. యస్. కుడ్వా ఐ. సి. యస్. గారు ఉదకమండలము నుండి నేడుదయమున చెన్నపురికి వచ్చిరి.

సింహళంలో భారతీయుల వలస నిషేధం

సింహళానికి యింకను దక్షిణ దేశంనుండి, పుదుక్కోట, తిరువాంకూరు సంస్థానాల నుండి కొందరు భారతీయు పనివారు దొంగతనంగా పోతున్నారని ప్రభుత్వంవారికి తెలిసింది. అట్లాపోరాదని, అట్లాపోయే వారికి సహాయం చేసే నాకలయజమానులకు శిక్ష విధింపబడునని యిదివరకు ప్రకటించియుండిరి. సింహళం ప్రభుత్వంవారు యిట్టి కూలీల దిగుమతిని అరికట్టుటకు క్రొత్తచట్టం గావించి, 5 సం॥ శిక్ష రూ. 10000 వరకు జరిమానా విధింప నిశ్చయించిరని మదరాసు ప్రభుత్వంవారు ప్రకటిస్తున్నారు.

రాయలసీమవాసులకు

డైరెక్టరు

హెచ్. వి. బాబుగారి దసరా కానుక

5—10—1943 మొదలు

అనంతపురం ఎక్సెల్ శియర్ టాకీసులో

ప్రొద్దుటూరు స్వామి టాకీసులో

9—10—1943 మొదలు

చిత్తూరు ప్రమీలా టాకీసులో

"పిస్తోలివాలి":—

నేషనల్ థియేటర్సువారి హిందీ స్టంటు పిక్చరుకు

సౌత్ ఇండియా రైట్సు.

సుకుమార్ బాబూ పిక్చర్సు, గాంధీనగర్,

బెజవాడ.

త్వరలో, మదరాస్, బెంగుళూరు, మైసూరు,

బెజవాడ, సికిందరాబాదు నగరాలలో విడుదల.



సుకుమార్ బాబు పిక్చర్సు రిలీజ్

త్వరలో విడుదల కానున్న కేంద్రములు

కర్నూలు రాధాకృష్ణ టాకీసు

తిరుపతి మహావీర్ టాకీసు

ఆదోని బియన్ పిక్చరు పాలెస్

తనివితీర

భానుమతి ప్రేమ సామ్రాజ్యం

సూర్యకుమారి మధురగానం

శాంతకుమారి హావ భావములు

కని, విని ఆనందించండి.

"మోహినీ భస్మాసుర":—

బందరు సరస్వతీటాకీసులో 5-వ తూరి 2-10-43 నుండి

రమ్యమైన 2-వ వారం.

నెగటివ్ రైట్సు:-

సుకుమార్ బాబు పిక్చర్సు, గాంధీనగర్,

బెజవాడ.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras